



www.aksharamteluguddaily.com

సుపథ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 17 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 31 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

**సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు**



హైదరాబాద్,ఏప్రిల్16( ((అక్షరంన్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక,

➢ మిగతా 2వ పేజిలో..

### సుప్రీం తదుపరి సిజెగా

# జస్టిజ్ బిఆర్ గవాయ్

**సిఫారసు చేసిన కొలీజియం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్16** (అక్షరంన్యూస్)

భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా

➢ మిగతా 2వ పేజిలో..

# కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

**మోడీకి భూములపై తప్పడు సమాచారం.. స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతాం: శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, ఏప్రిల్16**(అక్షరంన్యూస్)

కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదని, మోడీకి భూములపై తప్పుడు సమాచారం ఇచ్చారని, స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గతంలోనే తాము సుప్రీం ఆదేశాలకు కట్టుబడి

➢ మిగతా 2వ పేజిలో..

# నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

**నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు .. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి**



**హైదరాబాద్, ఏప్రిల్16** (అక్షరంన్యూస్)

ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పారంభించను న్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారా యణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే..

➢ మిగతా 2వ పేజిలో..

# జపాన్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఘనస్వాగతం పలికిన ప్రవాస తెలంగాణ వాసులు
- భారత ఎంబసీలో రేవంత్ బృందానికి విందు
- రాయబారి షిబు జార్జ్‌తో ముఖ్యమంత్రి భేటీ
- నేడు హైదరాబాద్ మెట్రోపై జైకాతో సమావేశం



హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 16 అక్షరంన్యూస్) పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా జపాన్‌కు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం బుధవారం ఉదయం టోక్యోకు చేరుకుంది. వారికి విమానాశ్రయంలో అక్కడి ప్రవాస తెలంగాణవాసులు, తెలంగాణ పారిశ్రామికవేత్తలు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితోపాటు హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, టీజీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఈవో మధుసూదన్‌తోపాటు పలువురు అధికారులు ఈ బృందంలో ఉన్నారు. వీరికి జపాన్‌లోని భారత రాయబారి షిబు జార్జ్ బుధవారం విందు ఇచ్చారు. వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన టోక్యోలోని ఇండియా హౌస్‌లో జరిగిన ఈ విందుకు కాంగ్రెస్ ఎంపీ రఘువీరారెడ్డితోపాటు తమిళనాడు నుంచి వెళ్లిన డీఎంకే ఎంపీలు కనిమొళి, నెపోలియన్ కూడా హాజరయ్యారు. విందు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమిళనాడు ఎంపీలతో పలు అంశాలపై మాట్లాడారు. రాయబారి షిబు జార్జ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడుల అనుకూలతలు, సులభతర వాణిజ్య విధానాలను వివరించారు. ఈ నెల 13 నుంచి అక్టోబరు 13 వరకు ఆరు నెలలపాటు జపాన్‌లోని ప్రముఖ నగరం ఒసాకాలో ఎక్స్‌పో–2025 జరుగుతుండగా.. 160కి పైగా దేశాలు ఇందులో పాల్గొంటున్నాయి. ఈ ఎక్స్‌పోలో

➢ మిగతా 2వ పేజిలో..



# మే 15న పోచంపల్లికి అందాల భామలు

- చేనేతకు విశిష్ఠ గుర్తింపు తెచ్చే ప్రణాళికలు
- టూరిజం శాఖ డైరెక్టర్ స్మిత సబర్వాల్

భూదాన్‌పోచంపల్లి, హైదరాబాద్, ఏపిర్ల్ 16 అక్షరంన్యూస్) : వచ్చేనెల 15న అందాల భామలు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లికి రానున్నారు. హైదరాబాద్‌లో మే 7 నుంచి 31 వరకు మిస్ వరల్డ్–2025 పోటీలను ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పోటీల్లో పాల్గొనే అందాల భామలకు భూదాన్‌పోచంపల్లి రూరల్ టూరిజం సెంటర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మేరకు ఇక్కడ చేస్తున్న ఏర్పాట్లను టూరిజం శాఖ డైరెక్టర్ స్మిత సబర్వాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత విశిష్ఠత, ప్రతిష్ఠ పెంచేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. తెలంగాణ సాంస్కృతిక వస్త్రాలను, చేనేత వారసత్వాన్ని ప్రపంచ ప్రేక్షకులకు ప్రదర్శించడానికి మే 15న చేనేత ఐకానిక్ పోచంపల్లిలో మిస్ వరల్డ్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. భూదాన్‌పోచంపల్లికి 35 దేశాలకు చెందిన విదేశీ ప్రతినిధులు వస్తారని స్మితా సబర్వాల్ తెలిపారు.

# రియల్ఎస్టేట్ సంస్థల్లో ఈడీ సోదాలు

- సురానా గ్రూప్, సాయిసూర్య డెవలపర్స్.. ఆర్యవన్ ఎనర్జీ సంస్థల్లో తనిఖీలు
- రూ.13వేల కోట్ల మేర.. బ్యాంకులను మోసగించిన సురానా
- 2019లో కేసు నమోదు చేసిన సీబీఐ




హైదరాబాద్, బోయినపల్లి, ఏప్రిల్ 16 అక్షరంన్యూస్)

వివిధ బ్యాంకులకు రూ.13 వేల కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టిన కేసులో రియల్ఎస్టేట్ సంస్థ సురానా గ్రూప్, దాని అనుబంధ సంస్థలు– సాయిసూర్య డెవలపర్స్, ఆర్యవన్ ఎనర్జీలపై చెన్నైవిభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. ఈ మోసాలపై ఐడీబీఐ బ్యాంకు అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో 2019లోనే బెంగళూరు విభాగం సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగా మనీల్యాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగింది. సురానా గ్రూప్ చైర్మన్, ఇతర డైరెక్టర్లు చెన్నైలో నివసిస్తున్నా.. వారికి హైదరాబాద్‌లో వ్యాపారాలున్నాయి. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాన్ని.. అనుబంధ సంస్థలకు అక్రమంగా మళ్లించినట్లు ఈడీ గుర్తించింది.

దీంతో.. హైదరాబాద్‌లోని సురానా గ్రూప్, సాయిసూర్య, ఆర్యవన్ ఎనర్జీ కార్యాలయాలు, వాటి డైరెక్టర్ల ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఈ క్రమంలో బోయినపల్లి డైమండ్ పాయింట్ సమీపంలోని అరిహంట్ కార్డు మాస్టర్ ఎన్‌క్లేవ్ కాలనీలోని సురానా యజమానుల ఇంట్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఈడీ అధికారుల సోదాలు కొనసాగాయి. కీలకమైన పత్రాలు, భూముల డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రాత్రి కడపటి వార్తలందేసరికి సోదాలు కొనసాగుతూనే ఉన్నా యి. దీంతోపాటు.. సురానా గ్రూప్ ఎండీ దేవేందర్ సురా నా ఇళ్లు,

➢ మిగతా 2వ పేజిలో..

# వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

- చీడపీడులు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక
- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్,ఏప్రిల్16(అక్షరంన్యూస్

వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిఘా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే

➢ మిగతా 2వ పేజిలో..

# జపాన్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ తొలిసారిగా ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేసింది. దీనిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాల గురించి ఈ పెవిలియన్‌లో విదేశీ ప్రతినిధులకు వివరించనున్నారు.

### నేడు 'జైకా'తో మెట్రో మీటింగ్..!

సీఎం రేవంత్‌రెడ్డి బృందం గురువారం జపాన్ బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ (జైకా) ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం కానుంది. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ ప్రాజెక్ట్ నిర్మాణంలో అతి పెద్ద భాగస్వామ్యమైన ప్రపంచ బ్యాంకులు సాయం అందించాలని కోరనున్నారు. రెండో దశ ప్రాజెక్ట్‌లో పార్ట్ -ఏ కింద 76.4 కిలోమీటర్ల మేర ఐదు కారిడార్లను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాయింట్ వెంచర్‌గా దీనిని చేపడుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు రూ.24,269 కోట్లను కేటాయించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 30 శాతం నిధులు రూ.7,313 కోట్లు ఇస్తుండగా, కేంద్ర ప్రభుత్వం 18 శాతం వాటాగా రూ.4,230 కోట్లు భరిస్తుంది.మరో 48 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం పూచీకత్తుగా ఇచ్చే సావరీన్ గ్యారంటీతో జైకా, ఏషియన్ డెవల్‌పమెంట్ బ్యాంక్ (ఏడీబీ), న్యూ డెవల్‌పమెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ), వంటి ఇంటర్నేషనల్ మల్టీ లేటరల్ సంస్థల నుంచి రూ.11,693 కోట్ల రుణాలను సేకరించనున్నారు. మిగతా 4శాతం పెట్టుబడి రూ.1033 కోట్లను పీపీపీ విధానంలో సమకూర్చుకుంటున్నారు. మొదటి దశ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎల్‌అండ్‌టీ సంస్థకు రూ.3 వేల కోట్ల వరకు జైకా రుణ సాయం చేసినట్లు తెలిసింది. అయితే కేవలం 2 శాతం వడ్డీతో రుణసాయం అందించే జైకా నుంచి ఎక్కువ మొత్తంలో రుణాలు సేకరించి ప్రాజెక్ట్‌ను కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జపాన్ టూర్‌లో జైకా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు.

# సుప్రీం తదుపరి సిజెగా జస్టిజ్ బిఆర్ గవాయ్

**మొదటిపేజీ తరువాయి..** ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.

# వ్యవసాయరంగంలో ఏఐ వినియోగం

**మొదటిపేజీ తరువాయి..**

గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ౹శస ÷ఔశసగ ÷ూష౹ప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ౹షశ ÷ఔసి౹−ష స౹÷ఎసష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

# నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

**మొదటిపేజీ తరువాయి..** ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుడూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

**మొదటిపేజీ తరువాయి..**

సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు- తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని స్పష్టం చేశారు. సెక్షన్ 179 ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి, సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ స్టేషన్‌కు హాజరయ్యేలా పిలిచే అధికారం కలిగి ఉంటాడు. ఈ నిబంధనల ఆధారంగానే స్మితాకు నోటీసు పంపినట్లు- తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే భాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ చిత్రాన్ని షేర్ చేయడం వల్ల నేరపూరిత చర్యలకు దిగడమేంటన్న ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి.

# కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

**మొదటిపేజీ తరువాయి..**

ఉంటామని చెప్పామన్నారు. అయితే ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాదని శ్రీధర్‌బాబు అన్నారు.నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం అన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణం. ఆ భూముల్లో కూడా ఇలాగే వచ్చాయి అన్నారు. భాజపా, భారాస కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నాం.

# రియల్‌ఎస్టేట్ సంస్థల్లో ఈడీ సోదాలు

**మొదటిపేజీ తరువాయి..**

కార్యాలయాలు, సాయిసూర్య, ఆర్యవన్ ఎనర్జీ కార్యాలయాల్లోనూ ఈడీ సోదాలు జరిగాయి. కాగా.. సాయిసూర్య డెవలపర్స్ ఎండీ సతీశ్‌చంద్ర గుప్తాపై ఇటీవలే పోలీసులకు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. అపార్ట్‌మెంట్లు, విల్లాలు కట్టిస్తామంటూ ప్రీలాంచ్‌పేరిట కోట్లను వసూలు చేసి, మోసగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన

### అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

గుంటూరు,ఏప్రిల్16 అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రిచంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జివి ఆంజనేయులు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రం ఎటువంటి పరిస్థితుల్లో ఉందో ప్రజలకు వివరించి, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏవిధంగా కష్టపడుతున్నదో తెలియజేయాలని సూచించారు.పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాల కల్పన సాధ్యమవుతోందని, ఆ దిశగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

## సోనియా,రాహుల్‌లపై ఇడి కేసు

### నేడు ఇడికార్యాలయం ముందు ధర్నా: పిసిసి

హైదరాబాద్,ఏప్రిల్16(అక్షరంన్యూస్)

సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగాటీ-పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటు-ందని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జ్‌షీటు- దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జ్‌షీటు-లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు- కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది. ఏప్రిల్ 25న ఈ కేసు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు- ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తెలిపింది.

## రైతుల ఉచ్చుకు చిక్కుకున్న చిరుత

మదనపల్లె,ఏప్రిల్16(అక్షరంన్యూస్)

అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నేటిపాళ్యం గ్రామం సమీపంలోని అడవిలో ఓ చిరుత ఉచ్చులో చిక్కుకుంది. రైతులు తమ పంట పొలాలను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి ఏర్పాటు చేసిన ఉచ్చులో ఈ చిరుత చిక్కుకొని గంటల తరబడి నరకయాతన అనుభవించింది. బుధవారం ఉదయం పొలాలకు వచ్చిన రైతులు చిరుతను కనుక్కొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడారు. రాత్రి నుంచి ఉచ్చులో చిక్కుకున్న చిరుతను బయటకు తీసేందుకు ఫారెస్ట్ ప్రయత్నాలు చేసారు. ఎఫ్ ఆర్ వో జయ ప్రసాద్ రావు, సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు, ఫారెస్ట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, ఉమాదేవిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తరవాత దానిని సురక్షితంగా అడవిలోకి వదిలారు.

## పాఠశాల వంటగదిలో విష ప్రయోగం

### 30 మంది విద్యార్థులకు తప్పిన ముప్పు

### నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి

ఆదిలాబాద్,ఏప్రిల్16((అక్షరంన్యూస్)

ఆదిలాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంక్‌లో దుండగులు పురుగుల మందు కలిపారు. మధ్యాహ్న భోజన సామగ్రిపై కూడా పురుగుల మందులు చల్లారు. బుధవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో పాఠశాలలోని వంట గదికి సిబ్బంది తాళాలు వేసుకుని వెళ్లారు. సెలవుల అనంతరం పాఠశాలకు వచ్చిన సిబ్బంది వంట చేసేందుకు పాత్రలు కడిగే సమయంలో దుర్వాసన, నురగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది చుట్టుపక్కల చూడగా పురుగుల మందు డబ్బా కనిపించింది. అలాగే తాగు నీటి ట్యాంక్‌లోనూ పురుగుల మందు కలిపినట్లు-గా సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది.. విద్యార్థులను తాగునీటి కుళాయిల వైపు వెళ్లకుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. ఈ ఘటనపై ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సరైన సమయానికి పాఠశాల సిబ్బంది గుర్తించి మధ్యాహ్న భోజనం వండకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ధర్మపురి పాఠశాలలో దాదాపు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా విష ప్రయోగం నుంచి బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఈ ఘటనపై పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు మండిపడుతున్నారు. అసలు స్కూల్ పిల్లలపై విష ప్రయోగం చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని.. చిన్న పిల్లలు ఏం పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చోడలోని ప్రభుత్వ పాఠశాల వంట గదిలోని నీటిలో పురుగుల మందు కలిపిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబ కలహాల కారణంగానే నిందితుడు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఈ నెల 13, 14వ తేదీల్లో సెలవు కావడంతో ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మూసివేశారు.

## ఎపి ఫైబర్ నెట్ ప్రక్షాళన

### తిష్టవేసుకున్న 500 మందిఉద్యోగుల తొలగింపు

అమరావతి,ఏప్రిల్16(అక్షరంన్యూస్)

ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పులో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు- అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ

### వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు

శ్రీశైలం,ఏప్రిల్16అక్షరంన్యూస్)

: నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణాలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

## వ్యవసాయరంగంపై ఆసక్తిని పెరగాలి

కరీంనగర్,ఏప్రిల్16(అక్షరంన్యూస్)

శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నా నేడు యువత పట్టణాల్లో ఉద్యోగాలు చేసేందుకే అధికంగా ఆసక్తిని చూపుతున్నారని కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు అదే రీతిలో ఉన్నారని తెలిపారు. తరచూ వ్యవసాయ నైపుణ్యతపై శిక్షణ నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగానికి సరైన అవగాహన లేక, సేద్యంలో పలురకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ యువతకు సేద్యంలో మెలకువలు, తక్కువ వ్యయంతో అధిక దిగుబడి, మార్కెటింగ్, సేంద్రియ సేద్యం, తెగుళ్ల గుర్తింపుతో పాటు అంశాలపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శిక్షణను ఇస్తారన్నారు. రైతుల ఆత్మహత్యలకు కారణాలను అన్వేషించాలని సూచించారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ తోడ్పాటు మాజీ కౌన్సిలర్ కె రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 16/అక్షరం న్యూస్ :

పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు దోహదపడుతున్న సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ శివాజీ నగర్ కాలనీకి చెందిన కె.నాగజ్యోతి గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వారికి రూ.60 వేలు మంజూరు కావడంతో రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ సహకారంతో చెక్కును ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లు అందించేందుకు ఎమ్మెల్యే సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయన్నారు. అనారోగ్యంతో బాధపడే పేద వారికి సీఎం రిలీఫ్ ఫండ్ లు ఉపశమన్నారు. ఈ కార్యక్రమం లో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుమార్, లక్ష్మి శ్రీ, నాయకులు నరేష్, శ్రీరాములు, శివగంగా, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఘన సన్మానం


**అంబేద్కర్ జయంతి వేడుకల కన్వీనర్ మారపాక రమేష్ కుమార్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 16/ అక్షరం న్యూస్ – : బాబాసాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలని అత్యంగా ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మరియు దళిత సంఘాలు ఆధ్వర్యంలో శాలువ, గజ మాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జీబి.శౌరి, కన్వీనర్ మారపాక రమేష్ కుమార్ దళిత సంఘల నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా వందలాది మందితో కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. సింగరేణి సీఅండ్ఎండి బలరాం నాయక్ తోడ్పాటుతో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద . 8 లక్షల ర్షూపాయలకు పైగా వేచ్చించి నిచ్చెనను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విదంగా అంబేద్కర్ భవన్ కి నిధులు కేటాయించి సంఘాల ద్వారా అంబేద్కర్ భవన్ ను ఉపయోగంలోకి తేవాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జెబీ శౌరి, కూసపాటి శ్రీనివాస్ మాదిగ, మధుసూదన్ చిన్ని, మంద హనుమంతు, తాండ్ర వెంకటేశ్వర్లు, హై కోర్టు న్యాయవాది యెర్రా కామేష్, కాకెల్లి సైమన్, బొమ్మెర శ్రీనివాస్, సబ్బారావు నాగేందర్(బుస్సి), చదలవాడ సూరి, కూరపాటి రవీందర్, మందా సాంబయ్య, గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సినీనటుడు రాజ్ తరుణ్ ఇంటి వద్ద ఉద్రిక్తం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 16/అక్షరం న్యూస్ : సినీనటుడు రాజ్ తరుణ్, లావణ్య కేసులో మరో హై డ్రామా జరిగింది. గండిపేట మండలం కోకాపేటలోని సినీనటుడు రాజ్ తరుణ్ ఇంటి వద్ద నగరంలోని మూసాపేట ప్రాంతం నుండి రాజ్ తరుణ్ ఇంటికి ఆయన తల్లిదండ్రులు రాజేశ్వరి, బసవరాజు వచ్చారు. వారితో పాటు కేర్ టేకర్స్ తో వచ్చిన రాజ్ తరుణ్ తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. రాజ్ తరుణ్ తల్లిదండ్రులు కోకాపేట్ కు రావడంతో స్థానికంగా ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇప్పటి వరకు కిరాయి ఇంట్లో ఉంటున్న తాము సొంత ఇంటికి రావాలన్న ఉద్దేశంతో వచ్చామని రాజ్ తరుణ్ తల్లిదండ్రులు తెలుపుతున్నారు. అప్పటికే ఆ ఇంటిలో లావణ్య ఉంటుందని తెలుసని అయినా ఇల్లు విశాలంగా ఉన్నందున తాము అదే ఇంటిలో వేరొక గదిలో ఉండాలని వచ్చినట్లు రాజ్ తరుణ్ తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. కాగా రాజ్ తరుణ్ తల్లిదండ్రులు తనను ఈ ఇంటి నుండి గెంటివేయడానికి వచ్చారని లావణ్య ఆరోపించింది. తమకు సంబంధించిన కేసు కోర్టులో ఉందని అయినా తనపై దౌర్జన్యం చేయటానికి ఇక్కడికి వచ్చారని లావణ్య ఆవేదన వ్యక్తం చేసింది. రాజ్ తరుణ్ తల్లిదండ్రులు కొంతమందితో కలిసి వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని లావణ్య ఆరోపించారు. ఇంటిలోనికి వస్తూనే సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని లావణ్య పేర్కొంది. గతంలో తానే రాజ్ తరుణ్ తో కలిసి ఉందామని చెప్పానని కలిసి ఉండడానికి వచ్చినట్లయితే తానెందుకు అడ్డుకుంటానని లావణ్య ప్రశ్నించింది. రాజ్ తరుణ్ తల్లిదండ్రులు రాజేశ్వరి, బసవరాజులు ఇంటిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా లావణ్య అడ్డుకుంది. పోలీసుస్టేషన్ కు వెళ్లి వచ్చిన తర్వాతనే రాజ్ తరుణ్ తల్లిదండ్రులు లోపలికి రావాలని వెల్లడించారు.

# గుడ్ మార్నింగ్ మణికొండతో సమస్యల పరిష్కారం






**-బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 16/అక్షరం న్యూస్ :

గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంతో ప్రజల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. బుధవారం గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు ప్రజాబిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. లాలమ్మ గార్డెన్స్ పరిసర ప్రాంతాలలో సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. అందులో భాగంగా పెంచిన ఆస్తి పన్ను విధానాన్ని ప్రతి ఒక్కరు దుయ్యబడుతున్నారని, ఈ మధ్య కాలంలో ప్రజలకు నేరుగా కానీ, వార్త పత్రికల ద్వారా కాని తెలియపరుచకుండా కనీసం కౌన్సిలర్ల ద్వారా కౌన్సిల్లో చర్చ చేయకుండా ఇంటి పన్ను పెంచడం దారుణమని, ఈ విధానాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారన్నారు. పైగా సరియైన సమాచారం ఇవ్వకపోగా ఏ ఆధారము పరిగణలోకి తీసుకొని కొంత మందికి ఆస్తి పన్ను పెంచి మరి కొంత మందికి అసలు పెంచక పోవడం విడ్డూరమని అన్నారు. వివరణ అడిగితే మున్సిపాలిటి అధికారుల నుంచి అసలు స్పందనే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ వ్యవస్థ ఇంజనీర్ అజమాయిషీలో జరగాలని, అందుకు భిన్నంగా కేవలం కాంట్రాక్టర్ల బాగు కోసం వేసినట్టు, వారికి లబ్ధి చేకూరే విధముగా అజమాయిషీ లేకుండా డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ కొత్తగా వేయడం జరిగిందని, సరియైన పద్ధతి ప్రకారం వేయలేదని, భిన్న రీతిలో ఏర్పరిచిన కారణంగా రోడ్డు నంబర్ 4 లోని ఇందు ఆర్కేడ్ అపార్ట్మెంట్ కూడలి వద్ద చిన్న పాటి వర్షానికే వరద నీరు ఇండ్లలోకి వస్తున్నవని, తద్వారా లిఫ్ట్ గుంతలలోకి కూడా నీరు చేరి నివాసితులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంచి నీటి సరఫరా ఒక సమయానికి పద్ధతి ప్రకారం విడుదల చేయడం లేదని, తీవ్రంగా నీటి ఎద్దడి ఉందనీ, వీరికి హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారి ట్యాంకర్స్ సదుపాయం కూడా సరిగ్గా లేదన్నారు. ఈ కారణంగా ప్రైవేట్ ట్యాంకర్ల మీద ఆధారపడుతున్నామని తెలిపారు. సన్నపాటి ఇరుకు సందుల్లోనీ ఇండ్లకు తగులుతూ 11 కేవి విద్యుత్ వైర్లు వెళ్ళడం వలన ప్రమాదాలు జరుగక ముందే ప్రత్యామ్నాయంగా బంచ్ కేబుల్ వేసి ప్రజలకు మేలు చేయాలని, వేళా పాలా లేకుండా కరెంట్ కట్టింగ్లతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. వీధి కుక్కలతో పిల్లలు పెద్దలు భయ భ్రాంతులకు గురౌతున్నారని కావున వాటికి స్టెరిలైజేషన్, వాక్సినేషన్ చేయడం వలన కొంత మేర ఉపశమనం కలుగుతుందని తెలిపారు. వీధిలో వ్యర్థ పదార్థాలను సమయానికి తీసుకెళ్ళకపోవడంతో గుట్టల్లా చెత్త పేరుకుపోయి దోమలతో పిల్లలు, పెద్దలు అనారోగ్యాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు వివరించారు. ప్రతి సమ స్యను సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుట్ట మీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, సంఘం శ్రీకాంత్, శ్రీనివాస్ చారి, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.






## బీజేఎంసీలో అభివృద్ధి పనులపై సమీక్ష

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 16/అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పరిష్కారం చూపే దిశగా అధికారులతో సమన్వయం చేసుకొని పని చేస్తున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. బుధవారం కార్పోరేషన్ కార్యాలయ కౌన్సిల్ హాల్లో కమిషనర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా త్రాగునీటి వనరులు, వార్డు వారీగా కార్యచరణ ప్రణాళిక,ఇందిరమ్మ ఇండ్లు రీవెరైఫికేషన్, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఎల్ఆర్ ఎస్ సర్వే, అడ్వర్ టైజ్మెంట్ పన్నుల వసూలు, పర్మనెంట్ మైగ్రేషన్ పెన్షన్స్ వెరిఫికేషన్, మహిళ సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్ ల జారీ, స్వచ్ఛ సర్వేక్షన్-2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్-అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వన మహొత్సవం నందు గల టార్గెట్స్ ప్రకారము మొక్కలు పెంచుట, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణ, ఆర్థిక సంవత్సరం 2025-26 లో టార్గెట్స్, వివిధ వార్డులలో వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు రిపైర్స్, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, కోర్టు కేసులపై సమీక్షించారు. ఈ మేరకు అందరూ సమన్వయం చేసుకొని పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డీఈఓలు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

# ఇంటిపట్టాల హామీ ఏమైంది...?

- **ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి..?**
- **జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 16 / అక్షరం న్యూస్ – : జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఎన్నికల సమయంలో ఇంటి పట్టాలు ఇస్తానని ఎంఎల్ఏ ఇచ్చిన హామీ ఏమైందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని దరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని ఎన్నికలు జరిగి 16 నెలలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభించకపోవడంతో ఇల్లులు కొనుగోలు, అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, నున్న శివ చౌదరి, పూణెం మురళి తదితరులు పాల్గొన్నారు.

## 27న ఎలుకతుర్తి కి తరలిరండి.. టిఆర్ఎస్ శ్రేణులకు చందర్ పిలుపు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బిఆర్ఎస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం రాత్రి శ్రీమై గ్రాండ్ హెూటల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హాజరై మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు ఎన్టిపిసి పట్టణంలోని వివిధ డివిజన్ ల (2 3 4 5 23 24)నుండి పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక్ హరి, మాజీ కార్పొరేటర్స్ కృష్ణవేణి ఎన్టిపిసి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .



# మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

• **రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 16/అక్షరం న్యూస్ : రంగారెడ్డి జిల్లాలో మంచినీటి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం ప్రతిమాసింగ్ పలు మున్సిపాలిటీల అధికారులతో సమీక్షించారు. ఈ మేరకు బుధవారం కార్పొరేషన్ కార్యాలయం కిస్మత్ పూర్ లో ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు బండ్లగూడ జాగీర్, శంషాబాద్, మణికొండ, నార్సింగి, తుక్కుగూడ, జల్ పల్లి, ఆదిబాట్ల, బడంగ్ పెట్, మీర్పేట్, పెద్ద అంబర్ పేట్, తుర్కయంజాల్ మున్సిపాలిటీల కమీషనర్లు, జలమండలి అధికారులతో త్రాగునీటి సమస్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవిలో త్రాగునీటి సమస్యలను అధిగమించడానికి వార్డు వారీగా కార్యాచరణ రూపొందించాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేయాలని ఆదేశాలు జారీచేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్లు, మునిసిపల్ అధికారులు, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

## వడగళ్ల వర్షంతో నష్టపోయిన వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 16(అక్షరం న్యూస్)

మండలం లోని పోత్కపల్లి, శానగోండ, ఇందుర్తి, గూడెం రెవెన్యూ గ్రామ ల పరిధి లో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి వరి పంట నష్టం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాల్లో క్షేత్ర పర్యటన చేసి పంటలను పరిశీలించారు అనం తరం అధికారులు మాట్లాడు తూ రైతులు అధైర్య పడొద్దని , పంట నష్ట రిపోర్ట్ ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపారు. క్షేత్ర స్థాయి లో వ్యవసాయ విస్తరణ అధికారులు నష్ట పోయిన పంటల ను సందర్శించి ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తారని తెలిపారు.

## 27న ఎల్కతుర్తికి తరలిరండి.. చందర్ పిలుపు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర నస్

బిఆర్ఎస్ పార్టీ ఎన్టిపిసి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం . శ్రీమై గ్రాండ్ హొటల్ లో బుధవారం రాత్రి జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హాజరై మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు ఎన్టిపిసి పట్టణంలోని వివిధ డివిజన్ ల (2 3 4 5 23 24)నుండి పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక్ హరి, కృష్ణవేణి మాజీ కార్పొరేటర్స్ ఎన్టిపిసి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 16 :

రాష్ట్ర ప్రభుత్వం గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ టీచర్లు సూచించారు, మండలంలోని జాఫర్ గూడెం, వెల్ది అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఆరోగ్యం ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల తల్లులు, గర్భిణిలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అలాగే పిల్లలు వయస్సు తగ్గట్టుగా ఎదుగతారని అన్నారు. ఈకార్యక్రమంలో వెల్ది గ్రామంలో అంగన్వాడీ టీచర్లు కె.రజిత, బి.లావణ్య, ఆర్.యాదలక్ష్మీ, జాఫర్ గూడెంలో జరిగిన కార్యక్రమంలో సెక్టర్ సూపర్ వైజర్ బి.సరస్వతి, అంగన్వాడీ టీచర్ రజిని, పంచాయితీ కార్యదర్శి కోటీశ్వర్. అంగన్వాడీ సూపర్ వైజర్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేత



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 16: ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారు ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఏలు కుంట రవి, నాగరాజు, రాజయ్య, యాదగిరి, హేమలత, లక్ష్మి, శేఖర్, అయిలయ్య, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సభలో ఉపాధ్యాయుడి రాజకీయ వ్యాఖ్యలు...

**బీజేపీ నేతల ఫిర్యాదు ..విచారణ జరపాలని వినతి...**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం పట్టణంలో జరిగిన అధికారిక కార్యక్రమంలో ఓ ఉపాధ్యాయుడు చేసిన రాజకీయ వ్యాఖ్యలు కలకలం రేపాయి. పదవ తరగతి బోర్డు పరీక్షల ప్రత్యేక పర్యవేక్షణ కేంద్రంలో, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుల సంఘానికి చెందిన నాగమల్లేశ్వరరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు.అయితే, ఈ సభలో డాక్టర్ అంబేద్కర్ జీవిత విశేషాలు, రాజ్యాంగ సూత్రాలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిన సందర్భంలో నాగమల్లేశ్వరరావు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ఇది అధికారిక వేదికపై అసంబద్ధ వ్యాఖ్యలుగా భావించిన బీజేపీ ఖమ్మం జిల్లా నాయకులు దీని మీద అభ్యంతరం వ్యక్తం చేశారు.జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించి, సంబంధిత ఉపాధ్యాయుడిపై విచారణ జరిపి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు అల్లిక అంజయ్య, వీరవెల్లి రాజేష్ గుప్తా, కుమిలి శ్రీనివాస్, బండ్ల రీగన్ ప్రతాప్, కందుల శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసమే ఐకెపి సెంటర్లు ఏర్పాటు

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు**





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 16: దళారుల బారిన పడకుండా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆ కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొంది ఆర్థికంగా అభివృద్ధి సాదిం చాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్, జాఫరగూడెం, వెల్ది, రఘ నాథపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అరుగాలం కష్టపడి పండించిన అన్నదాతకు సరైన మద్దతు ధర అందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. ఏ-గ్రేడ్ క్వింటాళుకు రూ.2320. సి-గ్రేడ్ కు రూ.2300. సన్నాలకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఆర్డీవో శ్రీనివాస్, ఏపిఎం సారయ్య, ఎవో శ్రీనివాస్ రెడ్డి, కోళ్ల రవిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాషమియా, కుమార్, తోటకూరి రమేష్, ముప్పిడి శ్రీధర్, లోనే శ్రవణ్ కుమార్, నామాల బుచ్చయ్య, వెంకట్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ, నీరజ, భూలక్ష్మి, శిరీష రజిత, సుజాత, సీసీఎల్ స్వామి, ఉమా, శివారెడ్డి పాల్గొన్నారు



## క్రైస్తవులందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి..

**టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సుదర్శనం..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ 16 /తల్లాడ (అక్షరంన్యూస్)ప్రస్తుతం సమాజంలో క్రైస్తవ పాస్టర్లపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు

మానవత దృక్పథంతో ఖండించాలని క్రిస్టి యన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డేవిడ్ సుదర్శనం అన్నారు. బుధవారం కల్లూరు మండల టిసిసి కమిటీ సమావేశం మండల అధ్యక్షులు వేణు బాబు ఆధ్వర్యంలో చంద్రుపట్ల గ్రామంలో రాష్ట్ర కన్వీనర్ ఎం నిరీక్షణ రావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు సుదర్శన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం ఉంటుందని అన్నారు. ఒకరి స్వేచ్ఛను వేరే వారు హరించే అధికారం ఎవరికి లేదన్నారు. క్రైస్తవులందరూ కలిసికట్టుగా ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశాలు కల్లూరు డివిజన్ మహిళా అధ్యక్షురాలు కర్ణమ్మ, పెనుబల్లి మండల అధ్యక్షులు డేవిడ్ పాల్, కల్లూరు మండల అధ్యక్షులు వేణుబాబు, కల్లూరు మండలం ఫైర్ సెల్ అధ్యక్షులు జాషువా రెడ్డి, తదితర సేవకులు పాల్గొన్నారు.

## గాంధీ కుటుంబం పై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలి







**మంత్రి పొన్నం ప్రభాకర్.**

హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 16(అక్షరం న్యూస్ )

గాంధీ కుటుంబం పై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోనీ హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి చార్జిషీట్ లకు నిరసనగా బీజేపీ కి వ్యతిరేకంగా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ ధర్నా కార్యక్రమం చేపట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డుపై కూర్చొని బిజెపికి వ్యతిరేకంగా నిదానాలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ల ఈడి వేధింపులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ ధ్వజమెత్తారు.మోడీ,బీజేపీ కుట్రపూరిత వైఖరి నశించాలని అన్నారు.గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలి.గుజరాత్ లో జరిగిన ఎఐసిసి ప్లీనరీ సమావేశం తరువాత బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతుంటే కాంగ్రెస్ అగ్రనేతలను ఈడి కేసుల పేరుతో వేధింపులు చేస్తూ ఇబ్బందులు పెడుతుంది.కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతూ పెరుగుదల చూసి ఓర్వలేక అది నాయకత్వాన్ని ఈడి కేసుల పేరుతో చార్జిషీట్ ల పేరుతో ఇబ్బందులు పేడుతుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక దేశ స్వతంత్ర్యం కోసం పని చేసింది.దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతి కి పాల్పడకపోయేదా.దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బధనామ్ చేస్తున్నారు.85 సంవత్సరాలు ఉన్న సోనియా గాంధీ నీ కూడా విచారణ పేరుతో ఇబ్బంది పేడుతు రాక్షస్వతంతో వ్యవహరిస్తున్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించి రాజ్యాంగాన్ని రక్షించాలని నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని పార్లమెంట్ లో మాట్లాడుతుంటే అహ్మదాబాద్ సభతో బిజెపి ఎక్కడ దెబ్బతింటుందో కాంగ్రెస్ ఎక్కడ పెరుగుతుందో అని అధైర్యపరాచడానికి వేధింపులకు గురి చేస్తున్నారు.హుస్నాబాద్ వేదికగా బిజెపిని డిమాండ్ చేస్తున్నా,గాంధీ కుటుంబం అవినీతికి పాల్పడితే జైల్లో పెట్టండి కానీ కాంగ్రెస్ బలపడుతుంది అన్నప్పుడు ఇలా ఈడి కేసులతో ఇబ్బందులు పెడుతున్నారు.దేశంలో అనేక మంది నిరవ్ మోదీ లు దేశాన్ని దోచుకుంటే చర్యలు లేవు.దేశం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, ఎయిర్పోర్ట్, పోర్టులు,రైల్వేలు అన్ని ఆర్థిక సంస్థలు అదానీ ,అంబానీలకు అప్పగిస్తున్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన నెహ్రూ కుటుంబం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసులను సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఇబ్బందులు పెడుతున్నారు.దేశంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ,ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి కోరుకునే అందరూ ఈ వేధింపులు ఖండిస్తున్నారు..

సోనియాగాంధీ రాహుల్ గాంధీ అధైర్య పడవద్దని వారికి మీ వెంట మేమున్నామని దేశమంతా ముక్తకంఠంతో మద్దతిస్తుంది అన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ధర్నా చేపట్టింది.ఈడి లాంటి సంస్థలను బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను వేధింపులకు కక్ష సాధింపులకే వాడుతుంది.రాహుల్ గాంధీ సోనియా గాంధీ లను హుస్నాబాద్ కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు.ఈ ధర్నాలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నేతలు,అనుబంధ సంఘాల నేతలు ఎన్ఎస్ యుఐ యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గోకుల్ నగర్ ముత్యాల పోచమ్మ తల్లికి బోనాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ లోని ముత్యాల పోచమ్మ ఆలయంలో ఇటీవల అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. దానికి కొనసాగింపుగా బుధవారం గోకుల్ నగర్ లోని మహిళ లందరూ బోనాలతో సంప్రదా యబద్ధంగా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి ప్రజల ందరు పాడి పంటలతో సంతో షంగా ఉండాలని కోరు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 15 అక్షరం న్యూస్ :**
ఐ ఎన్ టి యు సి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శైలజ రానికి 03 నెలల పెండింగ్ వేతనాలు, మేని పేస్టో లో పెట్టిన ప్రకారంగా ఎఫ్ టి ఈ, పే స్కేల్, ఉద్యోగ భద్రత,, హెల్త్ కార్డులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఫీల్డ్ అసిస్టెంట్లు పెరవేణి కొమరయ్య, ముప్పిడి నాగేష్, ఎంజాల సతీష్, కన్నూరి రాజయ్య, ఎడ్లపల్లి సంపత్,సందవేన జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడుకి మాతృ వియోగం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:** సెంటినరీ కాలనీకి చెందిన టీబీజీకేఎస్ యూనియన్ అర్జీ-3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాతృమూర్తి గట్టమ్మ బుధవారం సాయంత్రం పరమపదించారు. హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి లో ఆమె మరణించారు.ఆమె మృతి పట్ల సెంటినరీ కాలనీ చెందిన టీబీజీకే యూనియన్, ఇతర యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు సంతాపం వెలబుచ్చారు.

# 41 డివిజన్లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**జ్యోతి నగర్ ఎన్ టి పీ సి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశానుసారం బుధవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 41 వ డివిజన్లో అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. నగర పరగ సంస్థ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి సింగరేణి అధికారి వరప్రసాద్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 41 వ డివిజన్ అధ్యక్షులు మిర్జా ఫజల్ బేగ్ ఇంచార్జ్ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ, డాక్టర్ సదానందం జంజర్ల అజయ్, డివిజన్ మహిళా ప్రెసిడెంట్ ఉమారాణి, మాజీ కౌన్సిలర్ దేవాకర్ణ, అభేద పర్వీన్, అభిలాష, తాజ్ బాబా (దద్దు), కమ్మ గిరి సంపత్, అబూబకర్, ఖమర్ పాషా, చోటు, పవన్, అన్వర్, భాగ్య, శారద, భాను, అఖిల, రాధా,హరేందర్,స్వరూప బిట్టు డివిజన్ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో మెగా హెల్త్ క్యాంప్...

## ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించాలి



### - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డ్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కమీషనరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రేని హాస్పిటల్ కరీంనగర్, కేర్ హాస్పిటల్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరిఖని, మాక్స్ విజన్ వరంగల్ ల, మంచిర్యాల ప్రభుత్వం హాస్పిటల్ డాక్టర్ సునీల్, సైకియాట్రిస్ట్ గారి సౌజన్యంతో ఏర్పాటు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, సిపిఆర్ స్పెషలిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచన మేరకు షూగర్, ఈసిజీ, 2డిఇకో, సిఎఫ్టి, కంటి, దంతలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలి అనేది స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి తెలియజేయడం జరిగింది. లిసిపి గారు కూడా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని చేశారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు.లి ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బందిలో ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..... ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా వుండాలని, ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతో పాటు రోజు వారి జీవితంలో ఆహారపు అలవాట్లలో మార్పు అవరసమని, పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని, సిబ్బంది రక్షణ, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులకు ఉందని , ఈ వైద్య శిబిరంలో సహకరించిన రేని కరీంనగర్, కేర్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ కరీంనగర్, మాక్స్ విషన్ వరంగల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్ తో పాటు ఎసిపిలు, ఆర్.ఐ లు, ఇన్స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, లిరెనీ హాస్పిటల్ - కరీంనగర్లి డాక్టర్ రవి కుమార్ - %జుబూ% సర్జన్, డాక్టర్ లతీష్ రెడ్డి - క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డాక్టర్ కె. సునీల్ కుమార్ - సైకియాట్రిస్ట్, డాక్టర్ థరోన్ అత్యవసర వైద్యుడు, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సీసీపీర్, లికేర్ హాస్పిటల్లి డాక్టర్స్ డాక్టర్ ముఖేష్ - కార్డియాలజిస్ట్, డాక్టర్ రమేష్ - న్యూరాలజిష్టి, డాక్టర్ మధు - ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ ఫరూక్ - జనరల్ ఫిజిషియన్, డాక్టర్ ఫరియా - గైనకాలజిస్ట్, మిస్టర్ లక్ష్మణ్ - %జూ=% స్పెషలిస్ట్, మిస్టర్ కిరణ్ - కేర్ హాస్పిటల్, లిడెంటల్ హాస్పిటల్ - గోదావరి ఖని డాక్టర్ శ్రీకాంత్ - డెంటల్ స్పెషలిస్ట్, లిమాక్స్ విజన్ - వరంగల్ డాక్టర్ నవీన్ - ఆప్తాల్మాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.






# కళ్యాణ్ నగర్‌లో సిమెంట్ రోడ్డు పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు మన 42వ డివిజన్లో నడుస్తున్న అభివృద్ధి పనులు ఉల్లిగడ్డల బజార్లో సీసీ రోడ్డు పనులు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి పరిశీలించారు. అభివృద్ధి పనులు పర్యవేక్షణలో రాముల మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం డి ఈ హనుమంతు నాయక్ మరియు నాయకులు పాతిపెల్లి ఎల్లయ్య గట్ల రమేష్ ఇండ్ల ఓదెలు మరియు స్థానిక వ్యాపారస్తులు వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య కాంట్రాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ - రజతోత్సవాలను జయప్రదం చేయండి

## - కోలేటి దామోదర్ ప్రకటన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



తెలంగాణా ప్రజల ఆశయాలను నెరవేర్చే ఏకైక నాయకుడు మన కె.సి.ఆర్ అని ,తెలంగాణ సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షించి, ఎంతో దూరదృష్టితో 25 సంవత్సరాల క్రిందట తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించారు. ఆ పార్టీ జెండా పట్టుకుని అహోరాత్రులు శ్రమించి, ప్రాణాలను కూడా లెక్కచేయకుండా నిరాహారదీక్షలు చేసి, పదవులను తృణప్రాయంగా త్యజించి మనకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారు. తెలంగాణ టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ సొసైటీ మాజీ చైర్మన్ పొలిటి దామోదర్ అన్నారు.కొత్త రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టి, పది సంవత్సరాలపాటు ఉత్తమ పాలన అంటే ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు రుచి చూపించారు. తెలంగాణాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు దేశమంతటా విస్తరించాలనే ఆలోచనతో తెలంగాణా రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చి, పార్టీని యావద్దేశానికి విస్తరించాలనే ప్రయత్నాలు చేశారు.అయితే, కొందరు స్వార్థపరులు అధికారాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవాలని కుతంత్రం చేసి, అలవికాని వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చారు. దురాశాపరుల పాలన ఎలావుంటుందో ఒక సంవత్సరంలోనే రాష్ట్ర ప్రజలకు రుచి చూపించారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలన చూసి తెలంగాణా బిడ్డగా కె.సి.ఆర్. గారి మనసు తల్లడిల్లిపోయింది.తెలంగాణ ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు మరొకసారి నడుం బిగించి కార్యరంగంలోకి దూకారు కె.సి.ఆర్ , దానికి నాంది ప్రస్తావనగా వరంగల్లులో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించి, తమ వాణిని ప్రజలకు చేరువ చేయాలని ఆయన సంకల్పించారు.మన తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేసే ఏకైక నాయకుడు కె.సి.ఆర్ సంకల్పానికి చేయూతనిచ్చి, వరంగల్ లో జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను జయప్రదంగా జరగడానికి కృషి చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలను, మద్దతుదారులను, అభిమానులను అభ్యర్థిస్తున్నాను. ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని సభలు ఘనంగా జరగానికి తోడ్పడవలసిందిగా రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

# తెలంగాణ ప్లాంట్ లో పని చేసే కాంట్రాక్టు కార్మికులకు అలవెన్సు బోనస్ ఇవ్వాలని సిఐటియు కరపత్రాల పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపి సి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి యాజమాన్యం తెలంగాణ ప్లాంట్ లో పనిచేస్తున్న సుమారు 1600 మంది కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధంగా రావలసిన హక్కులు, కనీస వేతనం,పీఎఫ్ , ఈఎస్ఐ, బోనస్, వారాంతపు సెలవులు, అలవెన్సులు లాంటి హక్కులు అమలులో జరుగుతున్న లోపాలను సరిచేయాలని, విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినప్పటి నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను యదావిధిగా కొనసాగించాలని, లొకేషన్లలో కాంట్రాక్టు మారిన పాత కార్మికులనే కొనసాగించాలని, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్లాంట్ గేట్ ముందు కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు.కరపత్రాల పంపిణీలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, కే రాజకుమార్, దండ రాఘవరెడ్డి, ఎండి యాకూబ్, ఎం రవి తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల నిధులతో ఇందిరమ్మ కాలనిలో సీసీ రోడ్డు పనులు



**మద్నూర్ /ఏప్రిల్ 16 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఇందిరమ్మ కాలనీ వాసులకు అత్యవసరమగు సిసి రోడ్డు పనులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది. బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మారేపల్లి గంగారాం, మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ , జూబ్రే సురేష్, రైస్ ఖాన్ నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించి కాలనీ వాసులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. 10 లక్షల నిధుల వ్యయం తో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. వర్ష కాలంలో ఇందిరమ్మ కాలనీ లో కాలనీ వాసులకు వర్షాల మూలంగా నడవటానికి ఇబ్బందులు కలుగుతున్న దృశ్య గ్రామస్థులు ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెళ్లడం తో 10 లక్షల నిధులతో కూడిన సిసి రోడ్డు పనులు మంజూరు చేయడం జరిగింది. కాలనిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం కావడం తో ఇందిరమ్మ కాలనీ వాసులు సంతోష వ్యక్త పర్చుడం జరుగుతుంది. మెనూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. సీసీ రోడ్డు పనుల ప్రారంభం లో మాజీ సర్పంచ్ నిజమోద్దీన్, భీమ్ రావు, సాబ్దే చందర్, సిరాజ్, విజయ్, నజ్రోద్దీన్, లక్ష్మణ్ సెట్, తురాబ్ ఖాన్, పండరి గౌడ్, అజయ్ టైలర్ తదితరులు గ్రామస్తులు, ఇందిరమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**...... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లిలిఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**లిలిభూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 16 అక్షరం న్యూస్**



ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు పెద్దపల్లి జిల్లాల్లో మండల స్థాయిలో భూ భారతి చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలకు రెవెన్యూ డివిజన్ అధికారులు, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) , జిల్లా కలెక్టర్ హాజరై ప్రజలకు చట్టంలోని అంశాలను వివరిస్తారని కలెక్టర్ తెలిపారు.

ఏప్రిల్ 17 న ఉదయం 10 గంటలకు అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం మండలంలోని ఎన్టిపిసి మిల్లినియం హాల్ వద్ద ఏప్రిల్ 19న ఉదయం 10 గంటలకు ధర్మారం మండలంలోని నందిమేడారం రైతు వేదిక వద్ద ఏప్రిల్ 21 న ఉదయం 10 గంటలకు ఎలిగేడు మండలంలోని ఎలిగేడు రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 2 గంటలకు జూలపల్లి మండలంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ హాల్ వద్దఏప్రిల్ 22న ఉదయం 10 గంటలకు రామగిరి లోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్దమధ్యాహ్నం 2 గంటలకు కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద ఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద ఏప్రిల్ 24న ఉదయం 10 గంటలకు ఓదెల మండలం లోని ఓదెల రైతు వేదిక వద్ద మ మధ్యాహ్నం 2 గంటలకు ముత్తారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు పాలకుర్తి మండలం లోని పాలకుర్తి రైతు వేదిక వద్ద మమధ్యాహ్నం 2 గంటలకు శ్రీరాం పూర్ మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద మ ఏప్రిల్ 26న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ మండలం లోని సుద్దాల రైతు వేదిక వద్దఏప్రిల్ 28న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమాన్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**కోనుగోలు అంశంలో సమస్యల పై రైతులు 08728-224045 నెంబర్ కు ఫోన్ చేయాలి**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 16 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లాలో యాసంగి పంట ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , నాణ్యమైన పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నామని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ సైతం అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ఐకెపి, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గోన సంచులు, లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 7995050780 ఫోన్ నెంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుందని రైతులకు ధాన్యం కొనుగోలు అంశంలో ఎటువంటి ఫిర్యాదులు సమస్యలు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08728-224045 కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలి

**- దుద్దిళ్ల శీను బాబు**



రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని, మంథని నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఎల్లపుడు సుఖసంతోషాలతో ఆనందాలతో సుభిక్షంగా ఉండలాని ప్రత్యేక పూజలు చేసిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శీను బాబు. అనంతరం ఆలయ కమిటీ వాళ్లు శీను బాబుని శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఉద్యోగాలు సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలి: గోదావరిఖని ఏసీపీ రమేష్లి**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అగ్ని వీర్ రిక్రూట్ మెంట్ టెస్టులో ఉత్తీర్ణతను సాధించేందుకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. గోదావరిఖని సి ఆర్ క్లబ్ లో అగ్ని వీర్ ఆర్మీ రిక్యూమెంట్ ఫిజికల్, రాత పరీక్షకు సన్నదం అయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ లో భాగంగా బుధవారం స్టడీ మెటీరియల్ ను ఏసీపీ రమేష్, ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... అగ్నివీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ వింగ్‌లోకి రిక్రూట్‌మెంట్ కోసం జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష, దేహదారుఢ్య శిక్షణను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. స్టేడియంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్, మెడికల్, ఇతర ఫిజికల్ టెస్టులు అర్హత సాధించడానికి అన్ని రకాల శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అదేవిదంగా రాత పరీక్షల కోసం శిక్షణ ఇస్తామన్నారు దీన్ని సద్వినియోగం చేసుకోని ఉద్యోగ సాధనకై పట్టుదలతో నిరంతర శ్రమతో కష్టపడి అందరు ఉద్యోగాలు



సాధించి దేశ భద్రత, ప్రజా రక్షణలో భాగస్వాములు కావాలని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉద్యోగాలు సాదించాలనే తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఇంచార్జి మహిపాల్‌రెడ్డి, టీచింగ్ ఫాకల్టీ పాల్గొన్నారు..

## పెద్దకల్వల బస్టాప్ లో చలివేంద్రం ఎర్పాటు చేయాలి

**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 16 అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా కేంద్రానికి అతి సమీపం లో పెద్దకల్వల గ్రామ బస్టాప్ నిరుపయోగంగా అపరిశుభ్రంగా ఉందని వెంటనే అధికారులు దృష్టి సారించి వెంటనే శుభ్రపరిచి ఎండతీవ్రతను దృష్టిలో పెట్టుకొని బస్టాప్ లో చలివేంద్రం ఏర్పాటు చేయాలని పెద్ద కాల్వలకు చెందిన యువకుడు శ్రీకాంత్ కోరారు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు ఇక్కడి నుండి వివిధ జిల్లాలకు ప్రయాణం చేస్తారని కాబట్టి విద్యార్థులు మరియు ప్రయాణికులు బస్టాండ్ బాగులేక రోడ్డు పక్కన ఉన్న చెట్ల నిడకు నిలబడటం ద్వారా ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని కాబట్టి గ్రామ కార్యదర్శి అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే బస్టాప్ మరియు చుట్టుప్రక్కల శుభ్రం చేసి అందులో చలివేంద్రం ఏర్పాటు చేయాలి అని పెద్దకల్వల గ్రామ యువకుడు శ్రీకాంత్ కోరారు

# మెడికల్ కాలేజీకి పార్థివ దేహం దానం



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 16(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోనికొలనూరు గ్రామానికి చెందిన జీగురు ఓదెలు మృతి చెందగా ఓదెలు శరీర దానం,ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ కు దానం చేసిన కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకుఅభినందనలు తెలిపిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్,పతిమ మెడికల్ కాలేజీ డీన్,సిఇఒ, ఎనాటమీ హెడ్,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ...స్థానిక వివరాలకు వెళ్తేఆదర్శం గ్రామస్థులు కొలనూరు నివాసి అయిన జీగురు ఓదెలు అనారోగ్యంతో 15.4.25 మరణించారు . తండ్రి ఆశయం మేరకు కుటుంబ సభ్యులు పార్థీవ దేహాన్ని ప్రతిమ మెడికల్ కాలేజీ, కరీంనగర్ కు ఇచ్చుటకు నిర్ణయం తీసుకున్నారు. ఓదెలు పార్థీవ దేహాన్ని బుధవారం కొలనూరు లోని మృతుడి నివాసంలో సదాశయ ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో ప్రతిమ మెడికల్ కాలేజీ, కరీంనగర్ కి అప్పగించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మృతి చెందిన ఓదెలు మరియు అతని భార్యకొద్ది కాలం క్రితం కీ.శే జీగురు ఓదెలు,భార్య కనకలక్ష్మి దంపతులు శరీర దానానికి ముందుకు రావడం జరిగింది అని కుటుంబ సభ్యులు ఏకమై తీసుకున్న ఈ నిర్ణయం స్ఫూర్తి దాయకమని , ఇంతటి సత్కార్యానికి తోడ్పడిన భార్య.కనకలక్ష్మి, కుమారులు కోడండ్లు..నాగయ్య మాలతి,అయిలయ్య అరుణ, రవీందర్ కళ్యాణి, రాంచందర్ కుమారి... కూతురు అల్లుడు లక్ష్మి రమేష్ మరియు మనుమలు మనుమరాండ్లకు అభినందనలు తెలుపుతూ కొలనూరు గ్రామ మాజీ సర్పంచ్ డిల్లీ శంకర్,గ్రామ యాదవ సంఘ అధ్యక్షులు జంగం కొంరయ్య, టీచర్ తోట రాజు,పెద్దలు బైరి రవి,కుర్మ సంఘం అధ్యక్షుడు జీగురు రవీందర్, జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం యేసుదాసు, ఉపాధ్యాయులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్,ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ డాక్టర్ వివేకానంద్(డీన్) డాక్టర్ రాంచందర్ రావు సి ఏ ఓ డాక్టర్ కిషన్ రెడ్డి (ఎనాటమీ హెడ్ ప్రసాదరావు రిజిస్ట్రార్ డాక్టర్ ప్రణయ్ కుమార్ లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ లయన్ వలస నీలయ్య (జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్)లయన్ పూసాల సాంబమూర్తి, లయన్ మాటేటి శ్రీనివాస్,లయన్ మాటేటి సంజీవ్. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు తాదూరి కరుణాకర్ (జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఓదెల బాధ్యులు క్యాతం మల్లేశం , కరీంనగర్ పట్టణ బాధ్యులు యస్.రాజకనకయ్య అభినందనలు ధన్యవాదాలు తెలిపారుద.




## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)**

ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన ఏఎస్సై యండీ. సౌకత్ అలీ కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఓ చంద్రకళ పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేకనే అసత్యపు ఆరోపణలు



**- రత్నాపూర్ కు ఇచ్చిన హామీ మేరకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం**

**- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 16 అక్షరం న్యూస్:**

మంథని నియోజకవర్గంలో నిర్మాణం చివరి దశలో ఉన్న కల్వర్టు విషయంలో పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలు అసత్యపూరితమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ అన్నారు. బుధవారం నాడు సెంటనరికాలనీలోని ఐఎన్టీయూసీ శ్రీపాద భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, ప్రజాధనంతో జరుగుతున్న అభివృద్ధి పనులను పటిష్టంగా, నాణ్యతతో పూర్తి చేస్తామని తెలిపారు. రహదారి నిర్మాణ బాధ్యతలను ఐదు సంవత్సరాల పాటు నిర్వాహక సంస్థ చూసుకుంటుందని, నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండే సమగ్రంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో నియోజకవర్గంలో విస్తృతంగా అభివృద్ధి పనులు జరుగుతుండగా, ఇవన్నీ తట్టుకోలేకే పుట్ట మధుకర్ తప్పుడు ఆరోపణలు చేస్తారని ఆరోపించారు. "ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా పని చేసిన వ్యక్తిగా శంకుస్థాపనలు అభివృద్ధి పనుల ప్రారంభ సూచిక అనే విషయాన్ని పుట్ట మధుకర్ తెలుసుకోవాలి" అని వ్యాఖ్యానించారు. కల్వర్టుతో పార్టీకి మద్దతు తగ్గుతోందన్నట్లు భావించి వక్రీకరించిన ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించాలన్న కుట్రలో భాగమని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నిష్కళంకమైన సేవా దృక్పథంతో పనిచేస్తున్నారని, మావోయిస్టుల చేతిలో తన తండ్రి మరణించినప్పటికీ ప్రజాసేవలో వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. రత్నాపూర్ గ్రామానికి ఇచ్చిన హామీ మేరకు పరిశ్రమ ఏర్పాటులో మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నప్పటికీ, దానిని అడ్డుకోవాలన్న ప్రయత్నాలు ప్రజలకు మంచికావని విమర్శించారు. ఈ సమావేశంలో రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపన్న, మాజీ డివిజన్ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోషం, టౌన్ ప్రెసిడెంట్ కాటన్ సత్యం, మాజీ ఎంపీటీసీలు కొప్పుల గణపతి, చిందం మహేష్, ముత్యాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తీగల సమయ, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మహిళ అధ్యక్షురాలు రాధికా రెడ్డి, కొలిపాక సారయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ కలవేనా శ్రీకాంత్, జెమినీ గౌడ్, గొర్రె నరేష్ యాదవ్, కాశెట్టి తిరుపతి, కాల్వ శ్రీనివాస్, మల్లేష్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు

## చేసిన రాష్ట్రంగా తెలంగాణ రికార్డు..



**చారిత్రాత్మక ఘట్టం.. సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతోనే సాధ్యమైంది.**
**అంబేద్కర్ విజన్ ను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 30 ఏళ్ల కల సాకారం..**
**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు..-కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 /వైరా (అక్షరంన్యూస్)**

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక ఘట్టమనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... ఎస్సీ ఉపకులాల 30 ఏళ్ల కల సాకారమైందని, ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం గా దేశంలోనే తెలంగాణ రికార్డు సాధించిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ దామోదర రాజనర్సింహా, మెంబర్ పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజన్ ను నిజం చేస్తూ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలని, ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు తొలగిపోవాలనే ఉద్దేశంతో అంబేద్కర్ లక్ష్యాన్ని కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టిందని చెప్పారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 9 నెలల కాలంలోనే ఆ ప్రక్రియను చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి దానికి చట్టబద్ధత కూడా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం వర్గీకరణ అమలుకు నాలుగు ఉత్తర్వులను సోమవారం విడుదల చేయడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా దళితులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం జీవితాంతం పరితపించిన అంబేద్కర్ జయంతి రోజున వర్గీకరణ ఆకాంక్ష సంపూర్ణంగా నెరవేరడం ఆనందంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్, కమిట్మెంట్ వల్లే వర్గీకరణ ఆకాంక్ష ఇంత త్వరగా సాకారం అయిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వర్గీకరణ అమలుపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని, ఆ మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం సాహసోపేత నిర్ణయం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కుల గణన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కూడా పరిష్కరించిందని చెప్పారు. ఈ రెండు కీలక నిర్ణయాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని మరోసారి రుజువు చేసిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత, పట్టుదలే కారణమని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# తల్లాడ క్షయ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో

## గల ప్రతి గ్రామ పంచాయతీని క్షయ రహిత..

**గ్రామ పంచాయతీ గా మార్చడమే లక్ష్యం..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 /తల్లాడ (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు తల్లాడ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో గల తల్లాడ, కల్లూరు ,ఏన్కూరు ,మండలాల్లోని ప్రతి గ్రామపంచాయతీని క్షయ రహిత పంచాయతీలుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ట్రీట్మెంట్ చికిత్స సూపర్వైజర్ వై సురేష్ తెలియజేశారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో కొత్త వెంకటగిరి గ్రామ పంచాయతీలో క్షయవ్యాధిపై అవగాహన నిర్వహించి, క్షయ వ్యాధి లక్షణాలున్న 29మంది నుంచి కళ్ళే నమూనాలు సేకరించి ఖమ్మం సి బి నాట్ పరీక్ష కేంద్రానికి పంపిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిల్లుపాడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ నీష్మ మాట్లాడుతూ కొత్త వెంకటగిరి గ్రామపంచాయతీ క్షయ రహిత గ్రామపంచాయతీ గా మార్చడానికి కృషి చేస్తున్నామని క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల పైబడి దగ్గు కల్లేరావడం, జ్వరం రావడం ,ఆకలి లేకపోవడం ,బరువు తగ్గడం, ఈ లక్ష్యాలు కనిపించినట్లయితే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలు మందులు ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి లాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్ ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఆశ కార్యకర్త జ్యోతి అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టంపై రేపు మధ్యంతర

## ఉత్తర్వులు ఇస్తాం : సుప్రీంకోర్టు

**హైదరాబాద్ – (అక్షరంన్యూస్) ప్రతినిధి**



కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ ప్రారంభించింది. అయితే, వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు నిరాకరించిన ధర్మాసనం.. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను చేర్చడం, వక్ఫ్ ఆస్తులపై వివాదంపై కలెక్టర్లకు అధికారాలు, కోర్టులు వక్ఫ్గా ప్రకటించిన ఆస్తులను డీ నోటిఫై చేయడం తదితర కీలక నిబంధనలపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. ఈ సందర్భంగా కేంద్రం ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ చేస్తూ విచారణను గురువారం మధ్యాహ్నం 2 గంటలకు విచారణ వాయిదా వేసింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ కన్నా, జస్టిస్ పీవీ సంజయ్కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్తో కూడిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశించింది. ఈ వివాదంపై దాఖలైన పలు పిటిషన్లపై రేపు మధ్యంతర తీర్పును ఇవ్వనున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపుతూ.. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వక్ఫ్ బోర్డులో తరహాలో ముస్లింలను హిందూ ట్రస్ట్లో భాగం చేయడానికి అనుమతించడానికి సిద్ధంగా ఉన్నారా? అని కేంద్రాన్ని నిలదీసింది. వందల ఏళ్ల నాటి వక్ఫ్ ఆస్తులకు ఇప్పుడు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించింది. సుదీర్ఘకాలంగా ముస్లిం కార్యక్రమాలకు వాడుతున్న (వక్ఫ్ బై యూజర్) ఆస్తులను డినోటిఫై చేస్తే అనేక సమస్యలు తలెత్తుతాయని పేర్కొంది. వక్ఫ్ బై యూజర్ ఆస్తులను రిజిస్టర్ చేయడం కష్టమని.. ఇది పలుమార్లు దుర్వినియోగమైందని ధర్మాసనం పేర్కొంది. నిజంగా ముస్లిం ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న ఆస్తులు ఉన్నాయని.. హిందువుల ఆస్తులను హిందువులే నిర్వహిస్తున్నారు కదా? అని ప్రశ్నించింది. పార్లమెంటుకు చట్టాలు చేసే అధికారం లేదా? హిందువుల కోసం కూడా పార్లమెంట్ చట్టాలు చేస్తుంది కదా? ఢిల్లీ హైకోర్టు కూడా వక్ఫ్ భూమిలోనే ఉందని అంటున్నారని.. చారిత్రక, పురావస్తు ఆస్తులను వక్ఫ్గా ప్రకటించడానికి వీలు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. వక్ఫ్ చట్టంలోని అభ్యంతరాలను ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చిన ఆయన.. వక్ఫ్ కొత్త చట్టంలోని అనేక నిబంధనలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు. కొత్త చట్టం ప్రకారం.. కలెక్టర్కు ఇచ్చే అధికారాలను సిబల్ ప్రస్తావించారు. కలెక్టర్ ప్రభుత్వంలో ఒక భాగమని, ఆయన న్యాయమూర్తి పాత్ర పోషిస్తే అది రాజ్యాంగ విరుద్ధమేనన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను చేర్చే నిబంధనను కోర్టుకు దృష్టికి తీసుకొచ్చారు. ముస్లింల హక్కులను కాలరాసేలా పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టారన్నారు.వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతోన్న ఆందోళనల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం బాధకరమని, హింసాత్మక ఘటనలు తమను తీవ్రంగా బాధించాయని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ప్రతివాదులకు సుప్రీంకోర్టు నోటీసులు చేస్తూ.. రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. చట్టంపై స్టే విధించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను తోసిపుచ్చింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. జేపీసీ ద్వారా సంపూర్ణంగా అన్నివర్గాలతో చర్చలు జరిపామని చెప్పారు. వక్ఫ్ అనేది కేవలం చారిటీకి సంబంధించిదేనని.. హిందూ ధార్మిక సంస్థలను సైతం ప్రభుత్వాలు

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లజోళ్లను అందజేసిన ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)**

వేసవి ప్రారంభం కావడంతో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఎదుర్కొనే అవస్థలను కొంత వరకు తగ్గించడానికి పోలీస్ ఉన్నతాధికారులు పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ట్రాఫిక్ విధులు నిర్వర్తించే సిబ్బందికి చలువ కళ్లజోళ్లను బుధవారం పంపిణీ చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిబ్బందికి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని ఉద్దేశ్యంతో నగరంలోని బిలీఫ్ హాస్పిటల్ సౌజన్యంతో అందజేసిన చలువ కళ్లజోళ్లను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, మేడంపూడి రామజ్యోతి, (బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ...ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి కంటికి ఎలాంటి ప్రమాదం కలగకుండా అందజేసిన చలువ అద్దాలను ప్రతీ ఒక్కరు చక్కగ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు,

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16/తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో డ్వాక్రా మహిళలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుకు మంచి గిట్టుబాటు ధరతో వడ్లను కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం చూసుకొని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ అధికారి హసీనా, రోజా గ్రూప్ డ్వాక్రా సభ్యులు నాగమణి, రేణుక, దొడ్డ సత్యం, గొడ్ల ఇస్సాక్, తాళ్ల ఆగస్టిన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరె కిశోర్‌కు దళిత రత్న అవార్డు



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 16(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన ఆరె కిశోర్ కు దళిత రత్న అవార్డు వరించింది. ప్రపంచ మేదావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం అందించే దళితరత్నా అవార్డును కిశోర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ చేతుల మీదుగా అందుకున్నారు. కిశోర్ జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గా పని చేస్తూ దళితుల హక్కుల కోసం చేసిన పోరాటాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈసందర్భంగా కిశోర్ మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ అవార్డు అందుకోవడం సంతోషంగాఉందని, తమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు సూచనలు, ప్రోత్సాహంతో చేసిన పోరాటాలే వారికి ఈ రోజు అవార్డు రావడానికికారణమన్నారు.తన ఉద్యమంలో అనేక రకాలుగా తనకు సహకరించిన మాల మహానాడు రాష్ట్ర పోలీస్ బ్యూరో చైర్మెన్ ర్యాకం శ్రీరాములు, ప్రధానకార్యదర్శి బట్టి సత్యనారాయణ, రాష్ట్ర మాల సాంస్కృతిక సారధి చైర్మెన్ ఎలుక దేవయ్యతో పాటు సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తిలకు కిశోర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హెచ్‌డీఎఫ్‌సీ నుంచి ఐదు కొత్త బిజినెస్ క్రెడిట్ కార్డులు




వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారి కోసం ప్రత్యేకంగా బిజినెస్ క్రెడిట్ కార్డులు అందుబాటులో ఉంటాయి.వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించే వాటిలాగే వీటిని వ్యాపార ఖర్చుల కోసం వాడుకోవచ్చు. ఇటీవల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బిజ్‌ఫస్ట్, బిజ్‌గ్రో, బిజ్‌పవర్, బిజ్‌బ్లాక్ పేరిట నాలుగు బిజినెస్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చింది. వాటి వివరాలేంటో చూద్దాం..బిజ్‌ఫస్ట్..బిజ్‌ఫస్ట్ కార్డు పొందేందుకు వార్షిక ఐటీఆర్ విలువ రూ.6 లక్షలకు పైన ఉండాలి. 55 రోజుల వరకు వడ్డీరహిత క్రెడిట్ లభిస్తుంది. ఈఎంఐ చెల్లింపులపై మూడు శాతం క్యాష్ పాయింట్లు ఉంటాయి. యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రానిక్స్, పేజాప్ లావాదేవీలపై రెండు శాతం, ఇతర వ్యయాలపై ఒక శాతం క్యాష్ పాయింట్లు పొందొచ్చు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో రూ.50 వేలు ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. స్విగ్గీ డైనౌట్ ద్వారా చేసే రెస్టారంట్ బిల్లు చెల్లింపులపై 20 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది.బిజ్‌గ్రో..బిజ్‌గ్రో కార్డుపై కూడా 55 రోజుల వడ్డీరహిత క్రెడిట్ గడువు ఉంటుంది. బిజినెస్ అవసరాల కోసం చేసే ప్రతి రూ.150 ఖర్చుపై రెండు క్యాష్ పాయింట్లు లభిస్తాయి. బిల్లులు, పన్ను చెల్లింపులు, వాణిజ్య సంబంధిత ప్రయాణాల కోసం చేసే ఖర్చులపై 10 పాయింట్లు లభిస్తాయి. వార్షిక ఐటీఆర్ విలువ రూ.6 లక్షలకు పైన ఉండాలి. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో రూ.1 లక్ష ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. రూ.400 నుంచి రూ.5,000 ఇంధన బిల్లుపై ఒక శాతం ఫ్యుయల్ సర్‌ఛార్జ్ రద్దు ప్రయోజనం ఉంటుంది. అలా గరిష్ఠంగా ఒక బిల్లింగ్ సైకిల్‌లో రూ.250 వరకు రాయితీ పొందొచ్చు. స్విగ్గీ డైనౌట్ ద్వారా చేసే రెస్టారంట్ బిల్లు చెల్లింపులపై 20 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది.బిజ్‌పవర్..బిజ్‌పవర్ కార్డు కోసం వార్షిక ఐటీఆర్ విలువ రూ.12 లక్షలకు పైగా ఉండాలి. ఈ కార్డుతో వ్యాపార అవసరాల నిమిత్తం చేసే ప్రతి రూ.150 ఖర్చుపై ఐదు రివార్డు పాయింట్లు లభిస్తాయి. బిల్లులు, పన్ను చెల్లింపులు, వ్యాపార ప్రయాణాలకు ఇది వర్తిస్తుంది. దేశీయ విమానాశ్రయాల్లో లాంజ్ యాక్సెస్ ఉచితం. మిగతా కార్డుల్లోలాగే దీని బిల్లింగ్ సైకిల్ కూడా 55 రోజులు. అంటే ఈ వ్యవధిలో బకాయిలు చెల్లించేస్తే ఎలాంటి వడ్డీ ఉండదు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.2,500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో కనీసం రూ.4 లక్షలు ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజు ఉండదు. దేశీయంగా 16 ఎయిర్‌పోర్టు లాంజ్ యాక్సెస్‌లు ఉచితం. ఒక త్రైమాసికంలో రూ.75,000 ఖర్చు చేస్తే మరో రెండు అదనపు యాక్సెస్‌లు లభిస్తాయి. ప్రియారిటీ పాస్‌ను ఉపయోగించి అంతర్జాతీయ విమానాశ్రయాల్లోనూ లాంజ్ యాక్సెస్ పొందొచ్చు.

బిజ్‌బ్లాక్..దీంట్లోనూ ప్రతి రూ.150 వ్యాపార ఖర్చులపై ఐదు రివార్డు పాయింట్లు లభిస్తాయి. ఎయిర్‌పోర్టుల్లో అపరిమిత లాంజ్ యాక్సెస్ ఉంటుంది. ట్యాలీ, ఆఫీస్ 365, ఏడబ్ల్యూఎస్, గూగుల్, క్రెడ్‌ఫ్లో, అజూర్ సహా ఇతరత్రా బిజినెస్ ప్రొడక్టివిటీ టూల్స్‌పై చేసే వ్యయాలకూ రివార్డు పాయింట్లు పొందొచ్చు. ఒక స్టేట్‌మెంట్ సైకిల్‌లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేస్తే రివార్డు పాయింట్లను క్లెయిం చేసుకోవచ్చు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.10 వేలు. పన్నులు అదనం. కార్డు పొందిన 90 రోజుల్లోగా రూ.1.5 లక్షలు ఖర్చు చేస్తే తొలి ఏడాది రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. వార్షిక ఐటీఆర్ విలువ రూ.21లక్షలకు పైన ఉండాలి.ఐటీఆర్, జీఎస్‌టీ రిటర్నులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, మర్చంట్ పేమెంట్ రిపోర్టులను ఉపయోగించి ఈ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 21-65 ఏళ్ల వయసున్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న భారత పౌరులు వీటికి అర్హులు.

# బిజినెస్

## రూ.664 కోట్ల సమీకరణ లక్ష్యంతో 2 ఐపీఓలు ప్రారంభం




పీవీసీ స్టెబిలైజర్ల తయారీ సంస్థ ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఐపీఓ మంగళవారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 29 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు.ధరల శ్రేణిని రూ.162-171గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.235.32 కోట్లు సమీకరించనుంది. మదుపర్లు కనీసం రూ.14,877తో 87 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. రిటైల్ మదుపర్లకు 35 శాతం, అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు 50 శాతం, సంస్థాగతేతర మదుపర్లకు 15 శాతం షేర్లను కేటాయించారు. ఈ ఐపీఓలో మొత్తం 1.38 కోట్ల కొత్త షేర్లను జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి వాటాలు అందుబాటులో లేవు. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్టవుతాయి.ప్లాటినం ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను 2016లో స్థాపించారు. పీవీసీ స్టెబిలైజర్లు, సీపీవీసీ అడిటివ్‌లు, ల్యూబ్రికెంట్లను తయారు చేస్తుంది. పీవీసీ పైపులు, ప్రొఫైళ్లు, ఫిట్టింగులుబీ ఎలక్ట్రికల్ వైర్లు, కేబుళ్లుబీ ఎస్‌పీసీ ఫ్లోర్ టైళ్లు, రిజిడ్ పీవీసీ ఫోమ్ బోర్డులు, ప్యాకేజింగ్ మెటీరియళ్లలో ఈ కంపెనీ ఉత్పత్తులను వినియోగిస్తారు. మహారాష్ట్రలోని పాల్‌ఘర్‌లో కంపెనీ తయారీ కేంద్రం ఉంది. జులై 2023 నాటికి ఈ సంస్థకు 12 పంపిణీ కేంద్రాలున్నాయి.ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్ ఐపీఓ సైతం ఈరోజే ప్రారంభమైంది. గురువారం వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని రూ.135-142గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.429 కోట్లు సమీకరించనుంది. మదుపర్లు కనీసం రూ.14,200తో 100 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపీఓలో మొత్తం రూ.329 కోట్లు విలువ చేసే షేర్లను కొత్తగా జారీ చేస్తున్నారు. మరో రూ.100 కోట్లు విలువ చేసే 70.42 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తున్నారు. ఈ షేర్లు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్టవుతాయి.ఎగ్జికామ్ టెలీ-సిస్టమ్స్ లిమిటెడ్‌ను 1994లో స్థాపించారు. పవర్ సిస్టమ్స్, విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ సంబంధిత వసతులను కల్పిస్తోంది. ఇప్పటి వరకు ఈ కంపెనీ భారత్ సహా ఆగ్నేయాసియాలో 61,000 డీసీ, ఏసీ ఛార్జర్లను ఏర్పాటు చేసింది. 2023 సెప్టెంబర్ నాటికి 15 ప్రముఖ వాహన తయారీ సంస్థలు దీనికి కస్టమర్లుగా ఉన్నాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వ్యాయామం చేస్తే.. ఇలా తినాలి!



ఆరోగ్యంగా ఉండాలన్నా, దృఢంగా మారాలన్నా... కేవలం కసరత్తులు చేస్తేనే సరిపోదు. వ్యాయామంతో పాటు కచ్చితమైన ఆహార నియమాలూ పాటించాలి. అవేంటంటే..వ్యాయామాలు చేసేవారు ఏదో ఒక తేలికపాటి భోజనంతో సరిపెట్టుకోకూడదు.ఆహారంలో తగినన్ని ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లూ ఉండేలా చూసుకోవాలి. అది కూడా ఒకేరకం పదార్థాల నుంచి కాకుండా వేర్వేరు రకాల ఆహారాల నుంచి అవి అందేట్టు చూసుకోవాలి. ఇందుకోసం అప్పటికప్పుడు ఆలోచించుకోకుండా, వారానికి సరిపడా డైట్‌ప్లాన్‌ని ఒక్కసారే వేసుకుంటే మంచిది. ఈ విషయంలో మీకు గైడ్ చేసేందుకు బోలెడు యాప్‌లు అందుబాటులో ఉన్నాయి.లేదా నిపుణులని సంప్రదిస్తే మరీ మంచిది.వ్యాయామం అయినా, ఆహారమైనా.... ఎంత అవసరమో అంతే తీసుకోవాలి. ఎలాగూ కసరత్తులు చేస్తున్నాం కదా అని అతిగా తినేయడం సరికాదు. సన్నబడాలన్న తపనతో అసలు తినకుండా కూడా వర్కవుట్లు చేయకూడదు.వర్కవుట్స్ చేయడానికి ముందు తినే స్నాక్స్‌లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండేట్టు చేసుకోవాలి. అప్పుడే తగినంత ఉత్సాహంతో వ్యాయామం చేయగలుగుతాం.కార్డియో ట్రైనింగ్‌కు వెళ్లేవారు పొట్టను ఎంత వీలైతే అంత ఖాళీగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఒక కప్పు గ్రీన్ టీ, ఏదైనా పండు తీసుకుంటే సరిపోతుంది. వర్కవుట్స్ తర్వాత తృణధాన్యాలతో చేసిన ఉప్మా, దోసె, కొవ్వు తక్కువగా ఉండే పాలు, పండ్ల రసాలు, పెరుగు వంటివి తింటే... కండరాలకు సాంత్వన లభిస్తుంది. భోజనం తర్వాత వ్యాయామం చేయాలనుకుంటే కచ్చితంగా మూడు నుంచి నాలుగు గంటల విరామం ఇచ్చి తర్వాతే జిమ్‌కి వెళ్లాలి.

## ఆ కాన్పుని... ముందుగా పసిగట్టొచ్చా?

మామూలుకన్నా గర్భిణుల్లో గుండెకొట్టుకునే వేగంలో మార్పు వస్తుందని మనకి తెలుసు! 'ఆ మార్పుల్ని సరిగ్గా అంచనావేసి నెలలు నిండకుండానే జరిగే కాన్పుల్ని అడ్డుకోవచ్చా?కనీసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చా?' అన్న దిశగా పరిశోధిస్తున్నారు శాస్త్రవేత్తలు. గుండె వేగాన్ని(హార్ట్ రేట్ వేరియబుల్స్- హెచ్ఆర్‌వీ) కొలిచే వాచ్‌లాంటి పరికరాల వాడకం ఇటీవల పెరుగుతున్న నేపథ్యంలో ఇది సులభం కూడానని చెబుతున్నారు అమెరికాలోని వెస్ట్ వర్జీనియా వర్సిటీ పరిశోధకులు. ప్రపంచంలోని 15 దేశాల్లో వీటిని వాడుతున్న సుమారు 250 మంది గర్భిణుల 'హెచ్ఆర్‌వీ'ని వీళ్ళు విశ్లేషించారు. నెలలు పూర్తిగా నిండాక ప్రసవించిన వారిలో- గర్భం ధరించాక గుండెకొట్టుకునే వేగం సాధారణంకన్నా తగ్గి, ఏడో నెల(35వ వారం నుంచి) పెరగడాన్ని చూశారట.అదే- నెలలు నిండక ముందే కాన్పయినవారిలో ఏడునెలలప్పుడు పెరగాల్సిన గుండెవేగం ముందుగానే ఎక్కువకావడం, మళ్ళీ ఉన్నపళంగా తగ్గడం... ఇలా విపరీతమైన హెచ్చుతగ్గుల్ని గమనించారట. కాబట్టి, ఈ అసాధారణ మార్పు ముందస్తు కాన్పుకి సూచికవుతుందన్న నిర్ణయానికి వచ్చారు. దీన్ని గుర్తించగానే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు!



## 'సీరం'...సొగసరి కోసం!



ముఖమంతా నల్లగా మారిపోయింది ఏం చేయాలి...ఈ మొటిమలు పోవాలంటే అసలేది వాడాలి... చర్మం నిగనిగలాడుతూ కనిపించాలంటే ఏ క్రీమ్ కొనాలి... అమ్మాయిల మనసుల్లో మెదులుతున్న ఇలాంటి ప్రశ్నలన్నింటికీ ఈమధ్య బాగా వినిపిస్తున్న సమాధానం 'సీరం వాడితే సరి' అన్నమాట...

అసలేంటీ సీరం... ఏమా సంగతులు...'అందమైన ప్రేమరాణి లేత బుగ్గపై చిన్న మొటిమ కూడా ముత్యమేలే' అంటూ అమ్మాయి అందాన్ని ఎంతగా పొగిడినా... ముఖంపైన చిన్న మచ్చ కూడా ఉండకూడదనే కోరుకుంటుంది ఏ అమ్మాయైనా. ఏ వయసులోనైనా మేలిమి ఛాయతో మెరిసిపోవాలనుకుంటూ అందాన్ని పెంచుకోవడానికి ఎన్నెన్నో సౌందర్యోత్పత్తులూ వాడేస్తుంది. అందుకోసమే మార్కెట్లోనూ బోలెడన్ని క్రీములూ, లోషన్లూ వస్తుంటాయి. ఈమధ్య వాటన్నింటినీ పక్కనపెడుతూ రకరకాల సీరమ్స్ వచ్చాయి. అందానికి సంబంధించిన చర్మ సమస్యలేవైనా కానీ సీరమ్ మంచి సొల్యూషన్ అంటూ వైద్యులూ వీటినే సూచిస్తున్నారు.సీరమే ఎందుకంటే...మందు ఏదైనా నేరుగా చర్మంలోకి చొచ్చుకుపోతేనే కదా అక్కడున్న సమస్య సమసిపోతుంది. సరిగ్గా ఈ సీరమ్స్ విషయంలోనూ అదే జరుగుతుంది. విటమిన్లూ, ఇతర పోషకాల్లాంటివన్నీ కూడా సీరమ్‌లో చిన్న చిన్న అణువుల్లా ఉంటాయి. ఇవి చర్మంలోని లోతైన పొరల్లోకీ సులువుగా చొచ్చుకునిపోయి చర్మానికి అవసరమైన పోషకాల్ని నేరుగా అందిస్తాయి. అందుకే మరి, చాలా తక్కువ సమయంలోనే కావాల్సిన ఫలితం వస్తుందన్నమాట.ఎలా పనిచేస్తాయి...బ్లాక్ హెడ్స్, మొటిమలు, మచ్చలు, రంధ్రాలు, ముడతలు, గీతలు... ఇలా ఒక్కో అమ్మాయికి ఒక్కో ఇబ్బంది. వీటిల్లో ఒక్కో దానికి ఒక్కోరకమైన సీరం దొరుకుతోంది. చర్మం మెరవడానికి సిట్రిక్ యాసిడ్‌తో ఉండే విటమిన్ సీ సీరం, ముడతలూ, గీతలూ పోయి కొత్త మెరుపును సంతరించడానికి రెటినాల్‌తో వచ్చే యాంటీఏజింగ్ సీరం, చర్మం ప్లప్ఫీగా నిగారింపుతో ఉండటానికి హైలురోనిక్ సీరం... యాంటీఆక్సిడెంట్లతో చర్మం మీదున్న బ్యాక్టీరియాల్ని తొలగించే విటమిన్ ఇ సీరం... లాంటివెన్నో అందుబాటులో ఉన్నాయి. ఇంకా ఎక్కువమందికి ఉపయోగపడేది నియాసినమైడ్ సీరం.

## యర్రా శ్రీకాంత్ కి ఘన నివాళి అర్పించిన..కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం ఇటీవల గుండెపోటుతో మరణం చెందిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సంతాప సభకు హాజరైన విజయ బాయి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించి.వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి వ్యక్తం చేశారు.

## 3 నెలలుగా జీతాలు లేక క్షేత్ర సహాయకులు ఇబ్బందులు..

**జీతాల మంజూరుకు కృషి చేయాలని ఎంపీడీవో కు వినతి..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ: గత మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామనీ, జీతాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని బుధవారం ఎంపీడీవో సురేష్ బాబుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబాలు గడవక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వ స్పందించి జీతాలు మంజూరు చేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై విధులు నిర్వహిస్తూనే వివిధ రూపాలలో సమస్యల సాధన కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలంలో విధులు నిర్వహిస్తున్న క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరశీలించిన ఏడిఏ కరుణశ్రీ , ఏఓ మయాన్ మంజుఖాన్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 /వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలంలో ఆదివారం రాత్రి వీచిన భారీ గాలులకు, వర్షానికి వరి,మిర్చి,మొక్క జొన్న,మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వైరా మండలం లోని పూసలపాడు గ్రామం లో ఏడీఏ టీ.కరుణశ్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారి మయాన్ మాంజుఖాన్ తో కలిసి బుధవారం నేల వాలిన, నేల రాలిన వరి పొలాలను పరిశీలించారు. రైతులతో కలిసి నష్ట పోయిన పొలాల వెంట తిరిగి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడిఏ రైతులతో మాట్లాడుతూ అకాల వర్షాలకి దెబ్బతిన్న ప్రతి పొలాన్ని ఏ ఈఓ లు పరిశీలిస్తారని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల రాములు, ఇజ్జగాని రాంబాబు, బొడ్డు లక్ష్మణరావు, బొడ్డు వెంకటేశ్వరరావు, ఏఈఓ కీర్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లకు ఆత్మీయ కానుక ..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 /తల్లాడ (అక్షరంన్యూస్)తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బుధవారం ఐసిడియస్ ఆధ్వర్యంలో"మా ఇంటి మణిదీపం" కార్యక్రమంలో భాగంగా ఆడపిల్ల కు జన్మనిచ్చిన గోనా దీప్తి ని అధికారులు స్వీట్ బాక్స్, ఫ్రూట్స్,

బేటీ బచావో బేటీ పడావో ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రతేక అధికారి జి శివప్రసాద్,ఎంపిడిఓ ఎ సురేష్ బాబు,ఎసిడిపిఓ జి నవ్యశ్రీ, సూపర్వైజర్ కె సత్యవతి, ఎఎన్ఎం విజయలక్ష్మి, రాంబాయి, గ్రామపంచాయితీ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు నాగరత్నం, వెంకటనర్సమ్మ, నాగమల్లీశ్వరి,నాగేంద్ర, ఆశాకార్యకర్తలు రాణి, రమణ, తదితరులు పాల్గున్నారు.

# క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి




**•బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి.**

**•విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవు.**

**•నేరసమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 16/ అక్షరం న్యూస్ – జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులందరితో నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మార్చి నెలలో విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. క్రికెట్ బెట్టింగులు,ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులకు శిక్షపడేలా పనిచేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేయాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలు నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 నకు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలబడాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు,సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని దొంగతనాల నివారణకై ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలియజేశారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి అలసత్వం వహించారాదని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వ్యక్తులపై నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు సీఐలు, ఎస్సైలు,జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 16 / అక్షరం న్యూస్ –

జిల్లా రహదారులపై ప్రమాదాలు జరగకుండా సమగ్రమైన రహదారి భద్రత ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జిల్లాలో ఎక్కువ నిడివి కలిగిన జాతీయ రహదారులతో పాటు, ఆర్అండ్‌బీ, పంచాయతీ రహదారులు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో ఆ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ చికిత్స నిమిత్తం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ తరపున ప్రణాళిక రూపొందించాలని డీఎంహెచ్‌వో ను ఆదేశించారు. ముందుగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రహదారి ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న గుర్తించిన ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తర్వాత ప్రాణాలు పోకుండా తక్షణమే ఆసుపత్రులకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉన్న దగ్గరి రహదారులు, హాస్పిటళ్లను ఎంపిక చేయాలని తెలిపారు. అదేవిధంగా అంబులెన్స్‌లు, ట్రామా కేంద్రాలపై ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాలు సంభవించకుండా రహదారులపై సైన్ బోర్డులతో పాటు, రేడియం స్టిక్కర్లు, జీబ్రాలైన్లు, స్టాపేజీలు వంటి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో మోటార్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికిఅధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశంలో గుర్తించి వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని. కళాశాలలు మరియు పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకుగాను ప్రమాద దృశ్యాల వీడియోలు మరియు ఫోటోలు ద్వారా ప్రమాదానికి గురైన వారి తల్లిదండ్రులు పడే వేదనను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. జిల్లాలోని రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. రహదారులు వెంట ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటుచేసిన పోల్స్ మాదిరిగానే జిల్లావ్యాప్తంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారుల్లో ప్రమాదాల నియాత్రలకు అన్ని శాఖలు సమన్వయంగా పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, డి సి హెచ్ ఓ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్" వెంటనే ఎత్తివేయాలి...

**• ఆదివాసీలను అడవినుండి దూరం చేసే కుట్ర కేంద్రం మానుకోవాలి..**

**• సుబ్లేడు, ఎం.వెంకటాయపాలెం లను మండలాలుగా ఏర్పాటుచేయాలి..**

**• ప్రొఫెసర్ కోదండరాం ను క్యాబినెట్ లోకి తీసుకోవాలి...**

**• విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16( అక్షరంన్యూస్ )

అడవి నుంచి ఆదివాసీలను దూరం చేసే

కుట్ర జరుగుతోందని, కేవలం ఇద్దరు పారిశ్రామిక వేత్తలకోసం కేంద్రం వేలాది మంది ఆదివాసుల ప్రాణాలను హరిస్తోందని, సాంప్రదాయ ఆటలాడుతూ పాటలు పాడి, వేట చేసుకుని బ్రతికే అమాయక ఆదివాసులను 'ఆపరేషన్ కగార్' పేరుతో పక్షుల్లా కాల్చి చంపుతోందని తెలంగాణ జనసమితి పార్టీ నేతలు ఆరోపించారు.ఖమ్మం నగరంలోని ఖానాపురం నూర్ రెసిడెన్సీ లో బుధవారం జనసమితి పార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. అడవిలో జీవించడం ఆదివాసుల హక్కు అని, అడవికి ఆదివాసులకు విడదీయరాని సంబంధం ఉందని దాన్ని ఎవరూ తుడిచి వేయలేరని కేంద్రంపై ఘాటుగా స్పందించారు. ఆకులు అలములు తింటూ వాగు వంకలతో, అడవి జంతువులతో సహజీవనం చేసి బ్రతికే అమాయక ఆదివాసి గిరిజనగూడెలను లూటీ చేపిస్తున్నారని ఇద్దరు పారిశ్రామికవేత్తల కోసం వేలాదిమంది అమాయక గిరిజనులను పిట్టల కాల్చి చంపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చత్తీస్ గడ్, తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో రోజుకు పదుల సంఖ్యలో అమాయక ఆదివాసి గిరిజనలను మానవత్వం మరచి తినేఅన్నంలో విషం కలిపి, తర్వాత కాల్చి చంపి వేస్తున్నారని ఆరోపించారు. అడవి నుంచి ఆదివాసి గిరిజనులను దూరం చేసి అక్కడున్న అటవీ సంపద, ఖనిజ సంపదను దోచుకొని ఆదాని, అంబానీలకు కట్టబెట్టడం కోసం ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి జేఏసీ చైర్మన్ గా ఉండి అసాధ్యమైనటువంటి దాన్ని సుసాధ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పెట్టిన ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం సార్ ను రాష్ట్ర క్యాబినెట్ లోకి తీసుకొని విద్యాశాఖ కేటాయించాలని, తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయి అక్రమ కేసుల పాలైనటువంటి ఉద్యమకారులకు జార?ండ్ రాష్ట్రంలో ఇచ్చినట్టుగానే ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో సుబ్లేడ్, ఎం.వెంకటాయపాలెం లను మండలాలుగా ప్రకటించి సుబ్లేడు మండలానికి నిజాం చేతిలో హత్య గావింపబడ్డ దివంగత జర్నలిస్ట్ సోయాబుల్లాఖాన్ పేరు పెట్టాలని, వారు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎస్కే సర్దార్, బెల్లంకొండ నాగేశ్వరరావు, మెహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగ సరఫరాదారుల నుండి 3 మిలియన్ టన్నుల బొగ్గును పొందిన ఎన్టిపిసి





### కోల్ ఇండియా సింగరేణికి ఇకనుంచి ఇబ్బందులే!?

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతదేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తిదారు అయిన ఎన్టిపిసి, గత ఆరు నెలలుగా ప్రైవేట్ రంగ గనుల నుండి 3 మిలియన్ టన్నుల బొగ్గును సేకరించింది. ఈ మార్పు, ముఖ్యంగా వేసవి డిమాండ్ గరిష్ట స్థాయికి ముందే, డోర్ స్టెప్ డెలివరీ ద్వారా స్థిరమైన బొగ్గు లభ్యతను నిర్ధారించే విస్తృత వ్యూహంలో భాగం గా ఈ కార్యక్రమం చేపట్టింది. ఇప్పటివరకు కోల్ ఇండియా సింగరేణి లాంటి సంస్థలతో బొగ్గు కొనుగోలు ఒప్పందాలు చేసుకుంది. అయితే భారతదేశంలో బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరం కావడం వాటిలో కొన్ని బొగ్గు బ్లాక్లో ఉత్పత్తి జరగడం ఎన్టిపిసికి అవకాశం గా మారింది. దీంతో పోటీ బిల్డింగ్ ద్వారా కొంత బొగ్గు సేకరణ ప్రారంభించింది. కాలక్రమంలో ఈ విధానం కోల్ ఇండియా, మరోవైపు సింగరేణికి కూడా ఆశనిపాతం కానున్నది. కంపెనీ ఇప్పుడు పోటీ బిడ్డింగ్ ద్వారా ఎంపిక చేయబడిన వాణిజ్య మైనర్లపై ఆధారపడే కొత్త బొగ్గు సోర్సింగ్ విధానాన్ని ఉపయోగిస్తోందని ఎన్టిపిసి వర్గాలు పేర్కొంటున్నాయి.. ఈ సరఫరాదారులు ఎన్టీపీసీ సైట్లకు నేరుగా బొగ్గును డెలివరీ చేయడం, లాజిస్టిక్లను క్రమబద్ధీకరించడం ఖర్చులను తగ్గించడం వంటి బాధ్యతలను కలిగి ఉంటారు. ఈ విధానం వల్ల ఎన్టీపీసి కి లాభం కలిగే అవకాశం ఉంది.

సాంప్రదాయకంగా, ఎన్టిపిసి .తన బొగ్గులో ఎక్కువ భాగాన్ని కోల్ ఇండియా నుండి, దాని స్వంత క్యాప్టివ్ మైన్స్, సింగరేణి బొగ్గు గనుల నుంచి సేకరిస్తుంది. కొంత భాగం విదేశీ బొగ్గు దిగుమతి చేసుకుంటుంది. తాజా సేకరణ నమూనా ఆ నమూనా నుండి నిష్క్రమణను సూచిస్తుంది, బదులుగా వేలం ద్వారా ప్రైవేట్ రంగ భాగస్వామ్యంపై దృష్టి పెడుతుంది. ఎన్టిపిసి వేలం ద్వారా బొగ్గు సేకరించి విధానం వల్ల కోల్ ఇండియా సింగరేణి నష్టపోయే అవకాశం ఉంది.

"ఈ కొత్త పద్ధతిలో, వాణిజ్య బొగ్గు గని సంస్థలు మాత్రమే బిడ్ చేయడానికి అర్హులు. కోల్ ఇండియా పాల్గొనడానికి అనుమతి లేదు. విజయవంతమైన బిడ్డర్లు కోల్ ఇండియా నుండి సేకరించిన బొగ్గును సరఫరా చేయలేరు" అని అధికారి వివరించారు. ఇటీవలి నెలల్లో, ఎన్టీపీసీ ఈ నమూనా కింద అనేక టెండర్లను జారీ చేసింది, ఫలితంగా దాదాపు 3 మిలియన్ టన్నుల థర్మల్ బొగ్గు కొనుగోలు చేశారు. కోల్ ఇండియా నుంచి బొగ్గు బొగ్గు కొనుగోలు చేసి వేలంలో పాల్గొనే అవకాశం లేకపోవడం అంటే ప్రైవేటు కొత్త బొగ్గు గనుల ను ప్రోత్సహించడమే అని భావిస్తున్నారు.

ఎన్టీపీసీ తన ఏకైక అతిపెద్ద కస్టమర్ అయినందున, ఈ మార్పు కోల్ ఇండియాపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపుతుందని పరిశ్రమ పరిశీలకులు అంటున్నారు. కొత్త మోడల్ విజయవంతమైతే, సాంప్రదాయ సరఫరాదారులపై ఎన్టీపీసీ ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించవచ్చు.

2025 వేసవిలో రికార్డు స్థాయిలో 277 వేల మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తున్న తరుణంలో ఈ మార్పు వచ్చింది. రాబోయే ఆర్థిక సంవత్సరానికి (%ఖీ%26) కోల్ ఇండియా 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇటు సింగరేణి కూడా 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని నిర్దేశించుకుంది.కొత్త వ్యూహం ప్రైవేట్ బొగ్గు గనులకు గణనీయమైన మార్కెట్ అవకాశాలను తెరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్ ఎల్ సి ఇండియా, జేఎస్డబ్ల్యూ ఎనర్జీ ఉత్కల్, సర్దా ఎనర్జీ అండ్ మినరల్స్, ఎస్ ఎం స్టీల్స్ అండ్ పవర్, జార?ండ్ ఎక్స్ప్లోరేషన్ అండ్ మైనింగ్ కార్పొరేషన్ మరియు ఇతర సంస్థలు ప్రభుత్వం నిర్వహించిన వాణిజ్య మైనింగ్ వేలం ద్వారా ఇప్పటికే బొగ్గు బ్లాకులను పొందాయి.2025 ఆర్థిక సంవత్సరంలో %చీూజ% మొత్తం విద్యుత్ ఉత్పత్తి 438.6 బిలియన్ యూనిట్లకు చేరుకుంది, అయితే దాని స్థాపిత సామర్థ్యం 80 వేల మెగావాట్లకు దాటింది. దాని సొంత గనుల నుండి, కంపెనీ గత సంవత్సరం 45 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసింది. 2020లో వాణిజ్య బొగ్గు తవ్వకం ప్రారంభించినప్పటి నుండి, బొగ్గు మంత్రిత్వ శాఖ 125 బ్లాక్లను వేలం వేసింది, ఇవి కలిసి 273 మిలియన్ టన్నులకు పైగా వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఒకసారి కార్యాచరణలోకి వస్తే, ఈ గనులు దేశీయ బొగ్గు ఉత్పత్తి మరియు ఇంధన భద్రతకు గణనీయంగా దోహదపడతాయని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టులు సంవత్సరానికి ?38,767 కోట్ల ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తాయని, ?40,960 కోట్ల విలువైన మూలధన పెట్టుబడులను ఆకర్షిస్తాయని మరియు దేశవ్యాప్తంగా దాదాపు 4.7 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా.

పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించడం ద్వారా ఎన్టీపీసీ తన కార్బన్ ఉద్గారాలను తగ్గించుకునే దిశగా కూడా చురుకుగా పనిచేస్తోంది. పవన, సౌర మరియు జలవిద్యుత్ వంటి దాని శక్తి మిశ్రమాన్ని వైవిధ్యపరచడానికి కంపెనీ ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుంది. కాగా ఎన్టిపిసి చేపట్టిన ఈ కొత్త విధానం విజయవంతం అయితే కోల్ ఇండియా కు కొంత మేరకు సింగరేణి కి నష్టం జరిగే అవకాశం ఉంది. అయితే ప్రైవేటు బొగ్గు గనులకు ఇది ప్రోత్సాహం కలిగిస్తుంది.



# డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ..

## నిరసన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 9వ వార్డులో మధిర వెళ్లే ప్రధాన రహదారి పక్కన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని స్థానికుల నిరసన చేపట్టారు. నివాస ప్రాంతాల మధ్య నిలిచిపోయిన మురికి నీరు తొలగించాలని డిమాండ్ చేశారు. నివాసాల మధ్య మురికి నీరు చేరటంతో దుర్వాసన దోమల మయంతో ఇబ్బందులు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ రింగ్ రోడ్డు సెంటర్ నుండి సోమవరం గ్రామం నేషనల్ హైవే రోడ్డు వరకు 12 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల రోడ్డు మంజూరు అయింది. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపట్టి సంవత్సరం గడుస్తున్న నేటికీ పనులు పూర్తి కాలేదు ప్రధాన రహదారి పక్కన గతంలో ఉన్న డ్రైనేజీని తొలగించడంతో ఆర్టీసీ బస్టాండ్ ఏరియా నుంచి మధిర రోడ్డు వైపు నుంచి వచ్చే మురికి నీరు నివాస ప్రాంతాలలో నిలిచిపోవడంతో 9వ వార్డు ప్రాంతం మురికి కూపంగా మారింది దీంతో పారిశుద్ధ్యం లోపించి స్థానిక ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖ అధికారులు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.









# దివంగత విశ్రాంత పోలీసు అధికారుల కుటుంబాలకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం.......





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

బుధవారం ఖమ్మం సిటీ లోని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ప్రత్యేక సమావేశం ఆ సంఘ కార్యాలయంలో సంఘ%శీ% అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ ల ఆధ్వర్యంలో జరిగినది. ఈ సమావేశంలో పరస్పర సహకారంతో మే ఒకటవ తారీఖు నుండి మరణించిన ప్రతి విశ్రాంత పోలీసు అధికారి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని సంఘం నిర్ణయించినది. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ప్రతి సభ్యుడు ప్రతినెల 300 రూపాయలు విధిగా అసోసియేషన్ అకౌంట్లో జమ చేయాలని,అట్టి డబ్బు నుండి మే ఒకటో తారీకు నుండి విశ్రాంత పోలీసు అధికారులు మరణించిన ఎడల వారి కుటుంబాలను ఆదుకోవడానికి రూపాయలు 50,000 ల చొప్పున ఉపకార వితరణగా అందించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు. ఇందుకు పోలీస్ అధికారుల సంఘములోని ప్రతి సభ్యుడు హర్ష%శీ% వ్యక్తం చేసినారు. ఈ సమావేశంలో విశ్రాంత అదనపు ఎస్పీలు ఎస్ వి ప్రతాపరెడ్డి, ఆర్ సాయి బాబా కార్యనిర్వాహక సభ్యులు ఎస్ సంజీవరావు,కే సోమయ్య, బి నాగేశ్వరరావు, జయకర్ బాబు,ఖాసీమ్, దస్తగిరి, వెంకటేశ్వరరావు, హరి సింగ్, రామచంద్రరాజు దావీదు,ఎం ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు.

# భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి....

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ..**

**భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల నిర్వహణ, షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, మండల కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామ పంచాయతీ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద పోస్టర్స్ ప్రదర్శించాలని, కరపత్రాలను తయారుచేసి గ్రామాలలో పంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.

లిఏప్రిల్ 17 నుండి 30 వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నియోజకవర్గ మండల కేంద్రాల వారీగా నిర్వహించు అవగాహన

కార్యక్రమాల వివరాలు:-

లిపాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోలి ఏప్రిల్ 17 న ఉదయం 9.00 గంటలకు నేలకొండపల్లి మండలంలో, ఏప్రిల్ 19న ఉదయం 9.00 గంటలకు తిరుమలాయపాలెం మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కూసుమంచి మండలంలో, ఏప్రిల్ 21 న ఉదయం 9.00 లకు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలోలి ఏప్రిల్ 21 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఖమ్మం అర్బన్ మండలంలో, ఏప్రిల్ 22న ఉదయం 9.00 గంటలకు రఘునాథపాలెం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 22 న మధ్యాహ్నం 2.00 గంటలకు ముదిగొండ మండలంలో, ఏప్రిల్ 23 న ఉదయం 9.00 గంటలకు మధిర మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఎర్రుపాలెం మండలంలో, ఏప్రిల్ 24న ఉదయం 9.00 గంటలకు చింతకాని మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు బోనకల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

లివైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 25 న ఉదయం 9.00 గంటలకు వైరా మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఏన్కూరు మండలంలో, ఏప్రిల్ 26 న ఉదయం 9.00 గంటలకు కొణిజర్ల మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు సింగరేణి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 28 న ఉదయం 9.00 గంటలకు సత్తుపల్లి మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు వేంసూర్ మండలంలో, ఏప్రిల్ 29 న ఉదయం 9.00 గంటలకు కల్లూరు మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు పెనుబల్లి మండలంలో, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు తల్లాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోలి ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 2.00 గంటలకు కామేపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంబేద్కర్ ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ పిఆర్ఓ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ప్రైవేట్ హాస్పిటల్ అంబేద్కర్ పిఆర్ఓ సేవా సంఘ ఆధ్వర్యంలో ఆర్థిక వేత్త , రాజనీతిజ్ఞుడు , భారత రాజ్యాంగ రూపకర్త , ఈ శతాబ్దపు మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఐఎంఏ అధ్యక్షులు కంభంపాటి నారాయణ , జిల్లా వైద్య విధాన పరిషత్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు , డాక్టర్ లు రణదేవ్ , రవికుమార్ , స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు . అనంతరం కేక్ కట్ చేసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు . ఈ ర్యాలీ మామలే గూడెం కార్యాలయం నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు నిర్వహించారు . హాస్పిటల్ లో రోగులకు మజ్జిగ ప్యాకెట్లు , పండ్లు పంపిణీ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బచ్చలకూరి బాలరాజు , జిల్లా అధ్యక్షుడు కాకర్లమూడి అనిల్ కుమార్ , ఉపాధ్యక్షులు కళ్యాణ్ , గౌరవ సలహాదారులు వై వి రత్నం , సాగరు , శ్రీను , నాగరాజు , మంగపతి , మాజీ అధ్యక్షులు వెల్తూరి వెంకట్ , ప్రధాన కార్యదర్శి రెంటాల శివ , శశి , స్టాలిన్ , సాదిక్ , గుమ్మడి వీరభద్రం , వీర కుమారు , రవి , మరియు యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు నేలకొండపల్లిలో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సును జయప్రదం చేయండి..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16( అక్షరంన్యూస్)

నేలకొండపల్లి :ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టం పై ఈనెల 17వ

తేదీన అనగా గురువారం (రేపు) నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్ లో అవగాహన సదస్సు జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, నిపుణులు పాల్గొని సందేహాలను నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. కావున రైతు సోదరులు,

భూ యజమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## చిత్రసీమలో ఎఐ వినియోగం

**త్వరలోపే కంపెనీ ప్రారంభించనున్న దిల్‌రాజు**



టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు సినీ రంగంలో మరో వినూత్న ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నాడు. క్వాంటం ఏఐ గ్లోబల్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మీడియా కంపెనీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త వెంచర్ ద్వారా సినీ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో మే 4న కంపెనీ పేరు సహా పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ఈ ప్రకటనను దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధికారికంగా విడుదల చేసింది, ఈ సందర్భంగా ఓ వీడియోను కూడా షేర్ చేశారు. ఈ కొత్త కంపెనీ వినోద రంగానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఏఐ సాధనాలను అభివృద్ధి చేసి అందించనుంది. దిల్ రాజు ఈ సహకారం గురించి మాట్లాడుతూ, సినిమా నిర్మాణంలో ఏఐ సాంకేతికత ద్వారా కొత్త అవకాశాలను సృష్టించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రకటన సినీ అభిమానులు, ఇండస్ట్రీ నిపుణులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## బంధం బలంగా ఉండాలంటే..ఒంటరితనం రావద్దు

**రష్మిక హాట్ కామెంట్స్**

ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

## భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి..

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **నేడు ఎన్టిపిసి మిలియన్ హాల్లో ప్రారంభం**
- **భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్‌ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ విడుదల చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు పెద్దపల్లి జిల్లాల్లో మండల స్థాయిలో భూ భారతి చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవగాహన కార్యక్రమాలకు రెవెన్యూ డివిజన్ అధికారులు, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) , జిల్లా కలెక్టర్ హాజరై ప్రజలకు చట్టంలోని అంశాలను వివరిస్తారని కలెక్టర్ తెలిపారు.

ఏప్రిల్ 17 న ఉదయం 10 గంటలకు అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద

మధ్యాహ్నం 2 గంటలకు రామగుండం మండలంలోని ఎన్టిపిసి మిల్లినియం హాల్ వద్ద

ఏప్రిల్ 19న ఉదయం 10 గంటలకు ధర్మారం మండలంలోని నందిమేడారం రైతు వేదిక వద్ద

ఏప్రిల్ 21 న ఉదయం 10 గంటలకు ఎలిగేడు మండలంలోని ఎలిగేడు రైతు వేదిక వద్ద మధ్యాహ్నం 2 గంటలకు జూలపల్లి మండలంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ హాల్ వద్ద ఏప్రిల్ 22న ఉదయం 10 గంటలకు రామగిరి లోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద మధ్యాహ్నం 2 గంటలకు కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్దఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద

ఏప్రిల్ 24న ఉదయం 10 గంటలకు ఓదెల మండలం లోని ఓదెల రైతు వేదిక వద్ద మ

మధ్యాహ్నం 2 గంటలకు ముత్తారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్దఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు పాలకుర్తి మండలం లోని పాలకుర్తి రైతు వేదిక వద్ద మ మధ్యాహ్నం 2 గంటలకు శ్రీరాం పూర్ మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద మ

ఏప్రిల్ 26న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ మండలం లోని సుద్దాల రైతు వేదిక వద్ద

ఏప్రిల్ 28న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద

భూ భారతి చట్టం పై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమాన్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది....





- **జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**
- **మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలను, మగ పిల్లలతో సమానంగా చూడాలి...**
- **రఘునాధపాలెం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రూపొందించి ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికార్లచే నిర్వహించే మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాధపాలెం గ్రామంలోని వాంకుడోత్ సునీత నరేష్ దంపతులకు 19 మార్చి, 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు, మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు.ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు.స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు.

జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి స్ఫూర్తి, తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికెట్ అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన

అధికారిణి ఎన్. మాధవి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి - కొత్త ఆర్.ఓ. ఆర్. చట్టం పై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలి...





- **ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ**
- **రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహన..**
- **భూ భారతి - కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్)

భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, రెవెన్యూ శాఖ అధికారులతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి హక్కుల భద్రతకు, భూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. తహశీల్దార్లు చట్టంపై పూర్తి అవగాహన కలిగి, మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ లు వారి కార్యాలయ సిబ్బందికి చట్టంపై పూర్తి స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో చట్ట అమలుకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. రెవెన్యూ సదస్సులు చేపట్టి, ప్రజల్లో చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఎంపిడివో, ఎంపీవో, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను రెవెన్యూ సదస్సుల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. సదస్సులకు కనీసం 500 లకు పైగా జన సమీకరణ చేయాలని, ఫంక్షన్ హాల్, త్రాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ సదస్సులు సజావుగా చేపట్టాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, వచ్చిన రైతులకు కొత్త చట్టానికి సంబంధించి కరపత్రాలు ఇవ్వడం, వారి సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. సందేహాల నమోదుకు రిజిస్టర్ నిర్వహించాలన్నారు.వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ధాన్య కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తకుండా తహశీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్లు వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ సమస్యలుంటే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో సమస్యలుంటే మార్క్ ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని తగుచర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, కొత్త చట్టం, కొత్త రూల్స్ పై అధికారులు పూర్తి అవగాహన పొందాలన్నారు. చట్టాన్ని ఒకటికి రెండుసార్లు చదివి అవగతం చేసుకోవాలన్నారు. గురువారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.

వ్యవసాయ, వ్యవసాయేతర భూముల సమర్థవంత నిర్వహణ చేయాలన్నారు. 2020 లో ఉన్న రికార్డుల తప్పొప్పులను సరిచేయడానికి ఫిర్యాదుదారు ఒక సంవత్సరం లోపు దరఖాస్తు చేయాలని ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. చట్టంలో 11 మాడ్యూల్స్ ఇచ్చారని, ఒక్కో మాడ్యూల్ లో 2 నుండి 3 మాడ్యూల్స్ ఉన్నాయని అన్నారు. ప్రతి మాడ్యూల్ ని క్లిస్టర్ క్లియర్ గా అర్థం చేసుకొని అమలుచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం రైతులకు సూచించాలన్నారు. కొత్త చట్టంపై రైతుల్లో ఎలాంటి అభద్రతా భావం కలిగి ఉండకూడదని, భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే అనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. వారసత్వ భూ బదలాయింపు, సాదాబైనామ భూముల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలోని కీలక అంశాలు, తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, తప్పుచేసిన అధికారులపై ఎలాంటి చర్యలు, సివిల్ కోర్టుల పాత్ర, న్యాయ సహాయం, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డులు తదితర చట్టంలోని అంశాలను విశదీకరించి, రెవెన్యూ అధికారులకు చట్టంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారుల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేంద్ర గౌడ్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది చివరలో స్పిరిట్ సెట్స్‌లోకి ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాతే సందీప్ రెడ్డి స్పిరిట్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ షూటింగ్ మొత్తం 120 రోజులకు పైగా జరగనుందని, అందులో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని సమాచారం. ఈ సినిమా కోసం ప్రభాస్ జిమ్‌లో తీవ్రంగా వర్కవుట్ చేస్తూ కొత్త లుక్‌ను సిద్ధం చేస్తున్నారట. ఇప్పటివరకూ చూడని ప్రత్యేకమైన లుక్‌లో ఆయన ఈ చిత్రంలో కనిపించనున్నట్లు- తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ఏ వార్త అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ షెడ్యూల్‌లో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని టాక్. తన లుక్ కోసం జిమ్‌లో వర్కవుట్ చేయనున్నారట. ఇందులో ప్రభాస్ ఇప్పటివరకూ చూడని లుక్‌లో కనిపించనున్నట్లు- సమాచారం. తాజాగా యూఎస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సందీప్ వంగా మాట్లాడుతూ దీని షూటింగ్ అప్‌డేట్ పంచుకున్నారు. చిత్రీకరణ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలు పరిశీలిస్తున్నట్లు- తెలిపారు. సందీప్ వంగాకు సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ డైరెక్టర్ రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేయనున్నట్లు- తెలుస్తోంది. రామ్ చరణ్ 'పెద్ది' పూర్తయిన తర్వాత ఈ సినిమా ప్రారంభించ నున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం చరణ్ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా

### ఓదెల-2పై శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్




'ఓదెల 2' టీ-జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమా కోసం ప్రేక్షకులు ఎలా అయితే ఎదురు చూస్తారో.. 'ఓదెల 2' కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్ర ఓపెనింగ్స్ అదిరిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా. టీజర్, -ట్రైలర్స్ నాకు బాగా నచ్చాయి. అందరూ కలిసి చాలా మంచి సినిమా చేశారు. ఈ వేసవికి ఇదే బ్లాక్‌బస్టర్ అవుతుందని నా నమ్మకం అన్నారు. ఈ సినిమా, శివశక్తి పాత్ర నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం అని తమన్నా అన్నారు. ఈ చిత్రంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా ఇది అందరికీ నచ్చుతుంది. మీ స్పందన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అంది.

## డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను

- **మళయాల నటి విన్సీ సోనీ అలోషియన్**

డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావరణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ-గతేడాది ఓ నివేదిక స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నటి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# ప్రజా హక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత..





- ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం,
- పింఛన్ హక్కులుగా ఉండాలి...
- సీపీఐ(ఎం) 24వ మహాసభల తీర్మానాలపై పోరాటంతోనే శ్రీకాంత్ కు నివాళి..
- ప్రతి దేశంపైనా ట్రంప్ నిర్ణయాల ప్రభావం... స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు..
- యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు..
- ఎర్రజెండాను కాపాడిన ధీరుడు శ్రీకాంత్ కికేంద్ర మిటీ సభ్యులు తమ్మినేని
- బలమైన ఉద్యమాల నిర్వహణే కర్తవ్యం..
- రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (అక్షరంన్యూస్ )
ప్రజా హక్కుల పరిరక్షణ కమ్యూనిస్టుల బాధ్యత అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మధురైలో ఇటీవల జరిగిన పార్టీ 24వ ఆలిండియా మహాసభల్లో ఆహారం, ఇల్లు, ఉపాధి, విద్యా, ఆరోగ్యం, పింఛన్లను దేశంలోని ప్రతి పౌరుని హక్కులుగా చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ తీర్మానాల అమలుకు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ హక్కులు సాధనే పార్టీ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరై మృతి చెందిన యర్రా శ్రీకాంత్ కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఖమ్మంలోని త్రీటౌన్ బోస్ బొమ్మ సెంటర్లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభకు బీవీ రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రంప్ నిర్ణయాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలకు 125 శాతానికి పైగా వాణిజ్యసుంకాన్ని మోపేందుకు సిద్ధమయ్యాడన్నారు. గ్రీన్ కార్డులు, హెచ్1బీ వీసాలనూ రద్దు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు తెస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఆలిండియా మహాసభల్లో ఇద్దరు కామ్రేడ్స్ గుండెపోటుకు గురైనట్లు తెలిపారు. వీరిలో ఒక్కరు కేరళ మాజీ మంత్రి మణి... ఆయన కోలుకున్నారని, కానీ యర్రా శ్రీకాంత్ కోలుకుంటున్నట్టే కోలుకొని మృతి చెందటం బాధాకరమన్నారు. శ్రీకాంత్ మృతి పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా గడ్డుస్థితులు ఉన్న నేపథ్యంలో విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయంలో శ్రీకాంత్ లాంటి ప్రజలతో మమేకమయ్యే లక్షణం ఉన్న కమ్యూనిస్టు మన నుంచి దూరం కావటం ప్రజా ఉద్యమాలకు తీరని నష్టమన్నారు.

### లేబర్ కోడ్ ల అమలును నిరసిస్తూ మే 20న సమ్మె

నాలుగు లేబర్ కోడ్ లను మే నెల నుంచి అమలు చేస్తామని ప్రధాని మోడీ ప్రకటిస్తున్న నేపథ్యంలో వచ్చేనెల 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. ఈ కోడ్ లు అమలైతే కార్మికులు తమ బెనిఫిట్స్ అన్నింటినీ కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్, బస్తర్ ప్రాంతాల్లో మావోయిస్టుల పేరుతో గిరిజనులను హతమారుస్తున్నారని తెలిపారు. గిరిజనులను తరమివేసి అటవీ సంపదను హస్తగతం చేసుకోవాలనే యోచనలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు.

### ప్రజా హక్కుల రక్షణకు ఉద్యమించాలి...

ప్రజా హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలని బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం) అలిండియా 24వ మహాసభలు ఈ మేరకు తీర్మానం చేశాయన్నారు. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు ప్రతి ఒక్కరికీ ఉపాధి, విద్యా, ఆరోగ్యం, వృద్ధాప్యంలో పింఛన్లను పథకాలుగా కాకుండా హక్కులుగా గుర్తించాలని మహాసభల్లో తీర్మానించినట్లు తెలిపారు. ఈ హక్కుల సాధనకు కమ్యూనిస్టులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకు పోవడమే శ్రీకాంత్ కు నిజమైన నివాళి అన్నారు. సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ తరఫున శ్రీకాంత్ మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

### కష్టాలొస్తే గుర్తొచ్చేది కమ్యూనిస్టులే : తమ్మినేని వీరభద్రం

ప్రపంచీకరణ ప్రక్రియలో భాగంగా ఆచరణలోకి తెచ్చిన స్వేచ్ఛా వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షల్లో భాగంగా పన్నులు విధిస్తున్నాడని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. అమెరికాకు పోటీగా మారిన సోషలిస్టు దేశం చైనాను నియంత్రించేందుకు ఆ దేశ ఎగుమతులపై ట్రంప్ 140% సుంకం విధిస్తున్నాడని తెలిపారు. 44వేల కోట్ల డాలర్ల చైనా ఉత్పత్తులపై పన్నులు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ పన్నులను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నా ప్రధాని మోడీ నోరువిప్పటం లేదన్నారు. ప్రపంచ సెబబడిదారి విధానానికి అమెరికా నాయకత్వం వహిస్తుందన్నారు. బతుకే భారమయ్యే రోజులు రాబోతున్నాయి.. ఆ రోజు కాపాడేది కమ్యూనిస్టులేనని, కష్టమొస్తే కమ్యూనిస్టుల దగ్గరకు రావాల్సిందేనని తెలిపారు. మంత్రి పదవి ఇవ్వకపోతే సంగతి చూస్తామని సీఎంను హెచ్చరించే స్థితి వచ్చిందను, గీత దాటితే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను హెచ్చరిస్తున్నారంటే గీత దాటే పరిస్థితులు వచ్చినట్టేగా అన్నారు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు కావట్లేదన్నారు. ఖమ్మం జిల్లాలో పార్టీ విచ్చిన్న సందర్భంలో ఎర్రజెండాను కాపాడిన ధీరుడు యర్రా శ్రీకాంత్ అని పేర్కొన్నారు.

### అసమానతలపై ఉద్యమాలు: జాన్ వెస్లీ

దోపిడీ, అసమానతలను రూపుమాపటమే కర్తవ్యంగా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శాస్త్రీయ భావాలు పెంపొందుతున్న తరుణంలో మనువాద ధోరణులు, మూఢవిశ్వాసాలను పెంపొందించే శక్తులు పుట్టుకొస్తున్నాయన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాల్సిన దశలో అందరితో కలిసిపోయి ప్రజా మన్ననలు పొందిన నాయకుడు శ్రీకాంత్ దూరం కావలం నష్టదాయకం అన్నారు. ఇంకా ఈ సంస్మరణ సభలో పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి. పోతినేని సుదర్శన్. బండారు రవికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, సగర మేయర్ పునుకొల్లు నీరజ, డాక్టర్ యలమందలి రవీంద్రనాథ్, జీవీ మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు మెంతుల. శ్రీశైలం, చిన్నికృష్ణారావు మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. సభ ప్రారంభానికి ముందు యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సభలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, భూక్యా వీరభద్రం, బండి పద్మ. సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు భార్య యర్రా సుకన్య, కుమారులు రంజిత్. శ్రవంత్, జ్ఞానేశ్, సోదరులు యర్రా రమేష్, యర్రా గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






## హరిహరవీరమల్లు పవన్ యాక్షన్ సీన్స్



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు- ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు. ఇందులో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె కూడా ఇటీ-వల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమాలోని ప్రతి అంశంలో పవన్ భాగమయ్యారని తెలిపారు. రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మే9న ప్రేక్షకుల ముందుకు రానుంది.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609